# సంపాదకీయం

## పాఠశాల విద్యలో సంస్కరణలు ఎటువైపు?

ప్రభుత్వ రంగంలో మంచి పాఠశాల విద్యకు ప్రధానంగా కావలసిన ఉపాధ్యాయుల నియామకం పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ఉపాధ్యాయ పోస్టులు తగ్గించుకోవడానికి పాఠశాల విద్యను విధ్వంసం చేసిన జీఓ 117 తీసుకువచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ జీఓ రూపాన్ని మాత్రమే మారుస్తుందా, సారాన్ని కూడా మారుస్తుందా అన్నది పాఠశాల విద్య ముంగిట ఉన్న పెద్ద సమస్య. ఈ జీఓ ఉపసంహరణ ప్రక్రియ పేరుతో ప్రభుత్వం జనవరి 9న విడుదల చేసిన మెమో ఇక్కడ చర్చనీయాంశం. గత ప్రభుత్వం జీఓ 117 ద్వారా ఐదు ప్రధాన సమస్యలను సృష్టించింది: 1) ప్రాథమిక పాఠశాలలను నిలువునా రెండు ముక్కలు చేసి 3, 4, 5 తరగతుల బాలబాలికలను ఉన్నత పాఠశాలలకు పంపింది. అత్యధిక సందర్భాల్లో ఉన్నత పాఠశాలలకు వెళ్ళిన విద్యార్థులు నిర్లక్ష్యానికి గురికాగా, 1, 2 రెండు తరగతులతో మిగిలిపోయిన ఫౌండేషన్ పాఠశాలలతో కలిపి సుమారు 15 వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా దిగజారిపోయాయి. 2) 1 నుంచి 8 వరకు ఉండే అత్యధిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య ఎనిమిది నుంచి నాలుగు లేదా ఐదుకు తగ్గించారు. ఆ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 3) అత్యధిక ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడు, పి.ఇ.టి పోస్టులు రద్దు చేశారు. 4) ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత విభాగాల్లో తరగతి గదిలో విద్యార్థుల గరిష్ఠ సంఖ్యను వరుసగా 30, 35, 40/50 నుంచి వరుసగా 40, 52, 60గా మార్చారు. ఇంకా, వారానికి ఉపాధ్యాయులు గరిష్టంగా బోధించవలసిన పీరియడ్లను 32 నుంచి 42కు పెంచారు. దీనితో విజయవంతంగా నడుస్తున్న ఎక్కువ నమోదుగల పాఠశాలలు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులను కోల్పోయి నష్టపోయాయి. 5) ప్రభుత్వ పాఠశాలల్లో సమాంతరంగా నడుస్తున్న మాతృభాషా మాధ్యమ విభాగాలను రద్దుచేశారు. జీఓ 117 రద్దు చేయమని, పాఠశాల పునర్వ్యవస్థీకరణ జీఓ 84ను, ప్రాథమిక విద్య అందుబాటు దూరపరిమితి పెంపు జీఓ 85ను రద్దుచేయమని సుమారు అన్ని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు కూడా డిమాండు చేశాయి. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన మెమోలో విద్యార్థులు ప్రకాశవంతమైన భవిష్యత్‌తో గ్లోబల్ పౌరులు కావాలని లక్ష్య నిర్దేశం చేశారు. ప్రాథమిక విద్య పూర్తిచేసిన విద్యార్థులకు గత 20 ఏళ్లుగా చదవనూ రాయనూ రావడం లేదు. ఈ పరిస్థితుల్లో అంత గొప్ప లక్ష్య నిర్దేశం చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక ఆ మెమోలో ఏముందో చూద్దాం. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు మారుస్తున్నారు. ఇది మంచి పరిణామం. అయితే ప్రాథమిక విద్య అందించే అత్యధిక పాఠశాలలు గతంలో జీఓ 117 పద్ధతిలోనే రెండవ తరగతి వరకు మాత్రమే విద్య అందించే ఫౌండేషన్ పాఠశాలలుగా కొనసాగుతాయి. కొన్ని పాఠశాలలు మాత్రమే జీఓ 117 ముందు స్థాయికి వస్తాయి. అందులో కూడా కొన్ని బేసిక్ పాఠశాలలుగా, కొన్ని ఆదర్శ పాఠశాలలుగా వ్యవస్థీకరిస్తారు. ఆదర్శ పాఠశాలలు ఆదర్శంగా తయారవుతాయో లేదో కాని, బేసిక్ పాఠశాలలు కునారిల్లిపోతాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ మెమో ప్రకారం 60 లోపున విద్యార్థుల నమోదు ఉన్న ఏడు తరగతులకు (ఎల్.కె.జి–యు.కె.జి– 1 నుంచి 5 తరగతులకు) కలిపి ఇద్దరు టీచర్లను ఇస్తారు. వీటిని బేసిక్ పాఠశాలలు అంటారు. ఇవి పెద్ద సంఖ్యలో ఉంటాయి. వీటి పరిస్థితి దారుణంగా ఉంటుందని వేరుగా చెప్పనవసరం లేదు. ఇక నమోదు 60 దాటిన ప్రాథమిక పాఠశాలలకు ఏడు తరగతులకు (ఎల్.కె.జి–యు.కె.జి 1 నుంచి 5 తరగతులకు) కలిపి ఐదుగురు ఉపాధ్యాయులను ఇస్తారు. వీటిని ఆదర్శ పాఠశాలలు అంటారు. ఇటు బేసిక్ పాఠశాలలకు గాని, అటు ఆదర్శ పాఠశాలలకు గాని పూర్వ ప్రాథమిక విద్యకు (ఎల్.కె.జి– పిపి1– యు.కె.జి– పిపి2లకు) ప్రత్యేకంగా ఉపాధ్యాయులను ఇవ్వరు. ఇక కొన్ని ఆదర్శ పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులను ఇవ్వడానికి పెద్ద సంఖ్యలో ప్రాథమిక పాఠశాలలను 2వ తరగతి వరకు బోధించే ఫౌండేషన్ పాఠశాలలుగా కుదించడం, ఎల్.కె.జి నుంచి 5వ తరగతి వరకు మొత్తం ఏడు తరగతులు ఉండే బేసిక్ పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే ఇవ్వడం ఎంతవరకు సమంజసం? విద్యార్థి%–%ఉపాధ్యాయ నిష్పత్తి విషయంలో 'కేంద్ర విద్యా హక్కు చట్టం (బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009)' తగిన స్థాయిలో లేదు. ఆపైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు 'విద్యాహక్కు చట్టానికి మినహాయింపుగా' ఇచ్చిన ఒక తీర్పును ఉపయోగించుకుని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థి నమోదు 20 వరకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడ్ని ఇస్తూ వచ్చారు. ఇప్పుడూ అందులో మార్పులేదు. ఇక, నమోదు 21%–%40 స్లాబ్‌లో విద్యాహక్కు చట్టం ప్రకారం ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయిస్తున్నారు, కాని గురువారం విడుదల్కెన మెమో ప్రకారం నమోదు 21%–%30 ఉన్న ఫౌండేషన్ పాఠశాలలకు (ఎల్.కె.జి, యు.కె.జి ఇంకా 1వ తరగతి, 2వ తరగతి) ఒక ఉపాధ్యాయుడ్నే కేటాయించడం ఒక కొత్త కత్తిరింపు. ఆదర్శ పాఠశాలల స్థాపన పేరున ఈ కత్తిరింపులు జరుగుతున్నాయి. నమోదు 41%–%60 ఉన్న ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా పరిగణిస్తూ ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున మాత్రమే ఇవ్వబోతున్నట్లు ఇటీవలి మెమో బట్టి తెలుస్తుంది. ఈ స్లాబ్‌లో మూడవ ఉపాధ్యాయుడ్ని ఎందుకివ్వకూడదు? ఈ స్లాబ్‌లో కనీసం ప్రతి పంచాయితీకి ఒక పాఠశాల ఉంటుంది. మూడవ పోస్టును కేటాయించి వాటిని బలపరచవచ్చు, ఇంకా బాలబాలికల నమోదు 40, 60, 90 దాటిన ప్రాథమిక పాఠశాలలన్నింటికీ విద్యాహక్కు చట్టానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక పోస్టును ఇస్తే ప్రాథమిక స్థాయిలో సార్వత్రికంగా విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. అత్యధిక పాఠశాలలు ఆదర్శ పాఠశాల వైపు అడుగులు వేయగలుగుతాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నమోదు కూడా పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇచ్చే ఆ పోస్టును ఆంగ్ల భాషా బోధనకు ఉద్దేశించవచ్చు. మాతృభాషా మాధ్యమం, ఆంగ్లభాషా బోధన రెండూ సాధించవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం కొత్తగా పోస్టులు మంజూరు చేయవలసిన అవసరం లేదు. ఇప్పటికే మంజూరై ఖాళీగా ఉన్న పోస్టులను మార్పుచేసి నింపితే సరిపోతుంది. ప్రాథమికోన్నత పాఠశాలల విషయానికి వస్తే– ఎ) 6, 7, 8 తరగతుల నమోదు 60 పైన ఉంటే ఆ ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాల చేస్తామంటున్నారు. జీఓ 117 అమలు కారణంగా గత రెండు సంవత్సరాలుగా ప్రాథమికోన్నత పాఠశాలలు బాగా తెబ్బతిన్నాయి. అప్‌గ్రేడేషన్ అవకాశం ఉండకపోవచ్చు. బి) 6, 7, 8 తరగతుల నమోదు 30లోపున ఉంటే అటువంటి ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా కుదిస్తారు. గత రెండు సంవత్సరాలుగా నమోదు తగ్గినందున చాలా ప్రాథమికోన్నత పాఠశాలలు ఈ నిబంధనకు గురవుతాయి. సి) 6, 7, 8 తరగతుల నమోదు 31 నుంచి 59 ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రాథమికోన్నత విభాగాల కొనసాగింపు ఆయా సందర్భాలను బట్టి నిర్ణయిస్తామని చెప్తున్నారు. వాటి ఉనికి ప్రశ్నార్థకం చేశారు. 2017లో ప్రాథమికోన్నత పాఠశాలల విషయమై విస్తృతంగా చర్చ జరిగి, ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించాలని ఇచ్చిన జీఓ 29, 33, 42లను ప్రస్తుత అధికారులు పరిశీలించాలి. ఉన్నత పాఠశాల లేని దగ్గర కనీసం ప్రాథమికోన్నత పాఠశాల్కెనా ఉండడం బాలికల విద్యకు చాలా అవసరం. ఆవాస ప్రాంతం నుంచి ఒక కిలోమీటరు పరిధిలో ఐదవ తరగతి వరకు, మూడు కిలోమీటర్ల పరిధిలో 6, 7, 8 తరగతులు అందుబాటులో ఉండాలని, అందుకై 2021 డిసెంబర్‌లో వచ్చిన దూర పరిమితి జీఓ 85ను రద్దు చేసి అంతకు ముందటి విధానాన్ని పునరుద్ధరిస్తామని మెమోలో పేర్కొనలేదు. మంజూరై ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నీ నింపకుండా సామీప్యతకు, విద్యాప్రమాణాలకు మధ్య ఘర్షణ చూపుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో ఒక తరగతిలో విద్యార్థుల సంఖ్య 54 దాటితే రెండవ సెక్షన్ ఆరంభించడానికి అనుమతించడం మంచి పరిణామమే. జీఓ 117 ప్రకారం ఈ సంఖ్య 60 ఉంది. ఈ మెమోలో ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనిభారం గురించి ఒక చోట ప్రస్తావించారు. కాని ఒక వారంలో ఉపాధ్యాయులు బోధించవలసిన గరిష్ఠ పీరియడ్లను 42 నుంచి 32కి పునరుద్ధరించలేదు. ఇది ఉపాధ్యాయుల సమస్య కాదు, విద్యా ప్రమాణాల సమస్య అని అధికారులకు అర్థం కావడం లేదు.

**– డి. రమేష్ పట్నాయక్**
**కన్వీనర్, ఆంధ్రప్రదేశ్ విద్యాపరిరక్షణ కమిటి**

# రేషన్ కార్డులు అర్హులకు దక్కినపుడే ఆహారభద్రత!




రాష్ట్రంలో జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం మళ్ళీ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటామని, గతంలో ప్రజాపాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలో పెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామనీ, ఇకపై అర్హులకు ఆహార భద్రత కార్డుగా ఇచ్చే స్మార్ట్ కార్డ్ వాడి రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకోవచ్చని కూడా నిర్ణయించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్ అందిస్తున్న వివరాల ప్రకారం%–% అంత్యోదయ అన్న యోజన, అన్నపూర్ణ కార్డులు సహా మొత్తం రేషన్ కార్డుల ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుత రాష్ట్ర జనాభా 3,81,00,000 మందిలో 2,81,63,759 మంది రేషన్ లబ్ధిదారులుగా ఉన్నారు. జీడీపీ, జీఎస్‌డీపీ ఆధారిత ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వాలు చెప్పుకున్నప్పటికీ, దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం తగ్గడం లేదు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు మన దేశం ఇంకా చాలా దూరంలో ఉంది. దేశంలో, రాష్ట్రంలో అనారోగ్య మరణాలు, అకాల మరణాలు పెరిగిపోతున్నాయి. స్త్రీలలో, పిల్లల్లో రక్తహీనత పెరుగుతున్నది. ఆహార భద్రత చట్టం కింద కార్బోహైడ్రేట్స్ అందించడానికి బియ్యం, గోధుమల లాంటివి నెలకు ఐదు కిలోలు ఉచితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తున్నప్పటికీ, నిజమైన పోషకాహార భద్రత మెజారిటీ ప్రజలకు ఇప్పటికీ అందడం లేదు. భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ప్రజలకు చవక ధరలకు ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, దేశ జీడీపీలో ఆహార సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు వాటా 2014%–%–15లో 0.9 శాతం కాగా, అది 2024%–%–25 నాటికి 0.6 శాతానికి పడిపోయింది. కరోనా కాలంలో ఒక్క సంవత్సరం 2020–%–%21లో మాత్రమే అది జీడీపీలో 2.7 శాతానికి చేరింది. నిజానికి కేంద్ర ప్రభుత్వం జీడీపీలో కనీసం 5 శాతం కేటాయించినా అన్ని ముఖ్యమైన ఆహార ఉత్పత్తులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సబ్సిడీ ధరలపై అందించవచ్చు. సమగ్ర కుటుంబ సర్వే నివేదికపై మార్చి 2019లో ప్రభుత్వ ప్రెజెంటేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు పొందడానికి అర్హులు ఎవరంటే%–% దళిత కుటుంబాలుబీ అత్యంత వెనుకబడిన ఆదివాసీ తెగల కుటుంబాలుబీ ఇతర గిరిజన కుటుంబాలుబీ దినసరి కూలీ కుటుంబాలుబీ ఇంట్లో ఒక్క గది మాత్రమే ఉన్న కుటుంబాలుబీ మట్టితో కట్టిన ఇల్లు, తాత్కాలిక షెల్టర్, పాక్షికంగా ధ్వంసం అయిన రెండు గదుల ఇల్లు ఉన్న కుటుంబాలుబీ అనాథలు, వికలాంగులు ఉన్న కుటుంబాలు, శాశ్వత నివాసం లేని సంచార జాతుల కుటుంబాలుబీ ఇతర చోట్ల శాశ్వత నివాసం ఉన్న సంచార జాతులుబీ ఇప్పటికీ వృత్తిలో ఉన్న చేతి వృత్తుల కళాకారులు. ఆహార భద్రత రేషన్ కార్డు మంజూరు చేయడానికి ప్రధాన మార్గదర్శకం గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర లోపు ఆదాయంబీ పట్టణ, నగర ప్రాంతాలలో 2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండడం. ఈ ఆదాయాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదిక%–% రెవెన్యూ శాఖ అధికారులు ఎంక్వైరీ చేసి ఆదాయ సర్టిఫికెట్ జారీ చేయటం. కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం కాకుండా, ఈ అధికారులకు మరో రూపంలో కుటుంబ ఆదాయాన్ని తెలుసుకునే మార్గమేమీ లేదు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి, ఒక కుటుంబానికి అతి తక్కువ ఆదాయం చూపిస్తూ ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ చేస్తే దానికి ఎంత క్రెడిబిలిటీ ఉన్నట్లు? తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రైవేట్ రంగ సంస్థలలో ముఖ్యంగా వివిధ వ్యాపార, వాణిజ్య, సేవా రంగ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న దశలో నెలసరి వేతనంపై ఆధారపడి బతుకుతున్న వారి సంఖ్యపై ఎవరికీ స్పష్టత లేదు. అలాగే వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యపై కూడా స్పష్టత లేదు. వివిధ రాష్ట్రాల నుండీ తెలంగాణకు తరలివస్తున్న వలస కార్మికుల వివరాలను నమోదు చేసే యంత్రాంగం, విధానం కూడా లేదు. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాలలో ప్రైవేట్ రంగంలో కార్మికుల, ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ, వారికి ఆయా సంస్థలలో నియామక పత్రాలు, వేతన రసీదులు, సాంఘిక సంక్షేమ పథకాలు ఉండవు. పని గంటలు, సెలవులు కూడా నిర్దిష్టంగా ఉండవు. అదనపు పని గంటలు పని చేస్తే, అదనపు వేతనం చెల్లిస్తారన్న గ్యారంటీ లేదు. ఇవన్నీ ప్రైవేట్ రంగ ఉద్యోగులకు, కార్మికులకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది. కానీ గత మూడు దశాబ్దాలుగా కార్మిక శాఖ ఆ బాధ్యత తనది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందుతున్న వారి ఆదాయాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఎంత మాత్రం లేదు. కాబట్టి రేషన్ కార్డు కావాలనుకున్న ప్రతి కుటుంబం మార్గదర్శకాలకు అనుగుణంగా స్వయం ప్రకటిత డిక్లరేషన్‌తో, ఆదాయం చెప్పి దరఖాస్తు చేసుకుంటున్నది. ఆయా కుటుంబాల వద్దకు ఎంక్వైరీకి వెళ్ళిన రెవెన్యూ సిబ్బంది, తమ విచక్షణతో దానిని ఆమోదించడమో తిరస్కరించడమో చేస్తున్నారు. కానీ నిజానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దినసరి కూలీలను, పీస్ రేట్లపై పని చేస్తున్న హమాలీ కార్మికులను, ఇళ్ళలో పనిచేసే లక్షలాది మహిళా కార్మికులను, స్వయం ఉపాధి శ్రామికులను, ప్రైవేట్ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులను, ఉద్యోగులను, ప్రభుత్వ రంగ పరిశ్రమలలోనూ, ప్రభుత్వంలోనూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను, కార్మికులను, గత ఐదారేళ్లుగా కొత్తగా రంగంలోకి వచ్చిన గిగ్ అండ్ ప్లాట్‌ఫారం శ్రామికులను, ముఖ్యంగా రవాణా రంగంలో వచ్చిన ఓలా, ఉబర్ లాంటి ప్రైవేట్ సంస్థలలో స్వంత కారుతో, లేదా కారు కిరాయికి తీసుకుని జీవనోపాధి ఏర్పాటు చేసుకుని క్యాబ్ నడుపు కుంటున్న వారిని, ఇతర ప్రమాణాల రీత్యా పేదరికంలో ఉన్న వారిగా పరిగణించాలి. వారికి రేషన్ కార్డు మంజూరు చేయడానికి, ఇప్పటి వరకూ అమలైన మార్గదర్శకాలలో వెంటనే మార్పులు చేయాలి. కాబట్టి గ్రామీణ ప్రాంతంలో రేషన్ కార్డు జారీకి కుటుంబానికి ప్రస్తుతమున్న సంవత్సరానికి లక్షన్నర ఆదాయ పరిమితిని మూడు లక్షల రూపాయలకు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి ప్రస్తుతమున్న రెండు లక్షల ఆదాయ పరిమితిని మూడు లక్షల అరవై వేల రూపాయలకు పెంచాలి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఈ వేతనం లోపు ఉన్న కుటుంబాలకు ఆహార భద్రత కోసం రేషన్ కార్డు అందేలా చర్యలు చేపట్టాలి. గ్రామీణ ప్రాంతంలో భూముల విలువలు పెరిగిన మాట నిజమే కానీ, వ్యవసాయంపై ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. ఎన్ఎస్ఎస్ఓ నివేదిక ప్రకారం ఐదు ఎకరాలలోపు రైతు కుటుంబ ఆదాయం నెలకు రూ.9400 మాత్రమే. పైగా చాలా కాలంగా తెలంగాణ రాష్ట్ర భూములలో మాగాణి, మెట్ట భూముల వర్గీకరణ చేయడం లేదు. కాబట్టి, రేషన్ కార్డు జారీకి ఇప్పటి వరకూ ఉన్న మాగాణి మూడు ఎకరాలు, మెట్ట ఏడున్నర ఎకరాలు అనే నిబంధన తొలగించి, 5 ఎకరాలలోపు సన్న, చిన్నకారు రైతులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. ఇంట్లో ఉన్న గదుల సంఖ్యను బట్టి ఒక నిర్ధారణకు రావడం కూడా పారదర్శకంగా లేదు. ఇది కూడా అధికారుల విచక్షణపై మాత్రమే అమలయ్యే నిబంధన. సిబ్బంది అవినీతికి అవకాశం ఇచ్చే నిబంధన. కాబట్టి సిబ్బంది విచక్షణాధికారం నుండీ దీనిని తొలగించి, ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఆధారంగా, 100 చదరపు మీటర్ల లోపు ఇళ్లను లేదా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉండే ఇళ్లను (రెండిటిలో ఏదైనా) రేషన్ కార్డు పొందడానికి అర్హమైన ఇళ్లుగా పరిగణనలో పెట్టుకోవాలని వచ్చిన ఒక సూచనను చర్చకు స్వీకరించాలి. నిజానికి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి చిన్న ఇల్లు ఉండడం ఒక హక్కుగా మారాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాపితంగా ఇళ్ళు లేని పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని అంటోంది. ఈ నేపథ్యంలో స్వంత ఇంటి విస్తీర్ణంపై రేషన్ కార్డు జారీకి నిబంధనలలో తగిన సవరణలు చేయాలి. అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడం ఎంత అవసరమో, అనర్హులకు తొలగించడం కూడా అంతే బాధ్యతగా చేయాలి. లేకపోతే వేల కోట్ల నిధులు దుర్వినియోగం అవుతాయి. అలాగే రేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను అర్హులైన పేదలు దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా నిరంతరం కొనసాగించాలి. ఎప్పటికప్పుడు తగిన విచారణ చేసి కార్డులు మంజూరు చేయాలి. **– కన్నెగంటి రవి**

**తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ**

# ఆపరేషన్ కగార్ ఆపివేయాలి

ఏడాది కాలంగా మధ్యభారత, గోదావరి తీర అరణ్యాలలో సాగుతున్న కగార్ మారణ కాండల్లో ఇప్పటికే మరణించినవారిని వ్యక్తులుగా చెప్పడం కష్టమై 300 సంఖ్యతో ఇప్పటికే ఎన్ కౌంటర్ పేరుతో హత్య గానించబడ్డారు. 1 జనవరి 2024 6 నెలల పాప మంగ్లీ సోడితో ప్రారంభమైన కగార్ ఎన్ కౌంటర్ హత్యాకాండ గత ఏడాదితో 300 వరకు వస్తే, ఈ ఏడాది ప్రారంభంలో నెల పూర్తి కాకుండానే 50 సంఖ్యను దాటేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్ అణచివేత చత్తీస్ఘడ్ అబూజ్మడ్ ప్రాంతంలో అందులో నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని మొత్తం 4 వేల కిలోమీటర్ల దట్టమైన అటవీ ప్రాంతంలో ఇది కొనసాగుతుంది. ఇందులో 237 గ్రామాల్లో గోండు, మోరియా, అబూజ్ మరియు హల్బా తెగకు చెందిన 35 వేల మంది ఆదివాసీలు జీవిస్తున్నారు. ఇక్కడ ఇనుప ఖనిజం, గ్రాఫైట్, సున్నపురాయి, యురేనియంతో పాటు 28 రకాల 70 కోట్ల టన్నుల ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ఖనిజ వనరులను కార్పొరేట్లకు అప్పజెప్పడానికే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 104 ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈ ఎం.ఒ.యు.ల ఒప్పందాలు 2005 నుంచి కొనసాగుతున్నాయి. కానీ ఇక్కడున్న ఆదివాసీలు జల్, జంగిల్, జమీన్పై ఆదివాసీలకే హక్కు ఉందని పోరాటం ద్వారా చేస్తున్నారు. రాజ్యాంగం, చట్టాలు కూడా వారికి అనుకూలంగానే ఉన్నాయి. 1996లో వచ్చినటువంటి పేసా చట్టం గ్రామ సభల తీర్మానమే అంతిమంగా చెబుతూ అడవిపై ఆదివాసీలదే హక్కు ఉందని బలంగా ప్రకటిస్తున్నది. కార్పొరేట్ల అభివృద్ధి కోసం దేశ మూలవాసులైన ఆదివాసీలను అదే విధంగా ప్రజాస్వామ్య విఫలతలోంచే తప్పనిసరై సాయుధ పోరాటం చేస్తున్న విప్లవకారులను పూర్తిగా అంతమొందించైనా సరే కార్పోరేట్లకు ఖనిజ సంపదను అప్పగించాలని ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో 650 పోలీసు క్యాంపులను 7 లక్షల పోలీసు బలగాలను 100లాది డ్రోన్లను పదుల సంఖ్యలో హెలికాప్టర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగిస్తూ ఆదివాసీల హననానికి మావోయిస్టుల నిర్మూలనకు యుద్ధం కొనసాగిస్తున్నాయి. ఇది ప్రజాస్వామిక దేశంలో ప్రజలు ఉద్యమకారులు ఏ విధంగానైనా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు అవకాశం ఉంది. ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించడం కన్నా ఉద్యమాల అణచివేతనే పరిష్కారంగా భావిస్తూ ఇప్పటికి 50 ఏళ్ళుగా ఇప్పటికీ అణచివేతనే కొనసాగిస్తూ ఉద్యమ చరిత్రలోనే ఇప్పటికే 20 వేలకు పైగా ఎన్ కౌంటర్ హత్యలను కొనసాగించాయి. కాని గతంలో ప్రభుత్వాలెప్పుడు కూడా అంతమొందిస్తాం హత్యలు చేస్తామని తేదీలు నిర్ణయించి బలగాలను దించి దాడి చేయడమనేది రాజ్యాంగ ప్రభుత్వాలుగా భావించలేము. 2005 నుండి సల్వాజుడుం పేరుతో వేలాది మంది ఆదివాసీలను రమణ్సింగ్ ప్రభుత్వం హత్య చేసింది. ప్రొ.నందిని సుందర్, జస్టిస్ సుదర్శన్ రెడ్డిప్రజాస్వామిక బాధ్యత వలన సల్వాజుడుం రద్దుకాబడింది. కాని అందులో పని చేసిన వారందరిని డిఆర్ బలగాల పేరుతో కొత్త ఫోర్సుగా ప్రభుత్వంలో చేర్చుకున్నారు. సల్వా జుడుం తర్వాత 2009 లో ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రకటించబడింది. దీనితో సిఆర్పిఎఫ్ బలగాలతో పాటు డిఆర్ జి బలగాలు కూడా ఆదివాసులపై దాడులు చేస్తూ హత్యాకాండను కొనసాగించాయి. అందులో భాగంగానే 2012లో జరిగిన బాసగూడ హత్యాకాండ, 2013 లో ఎడిసిమెట్టలో కూడా ఇటువంటి మారణకాండనే కొనసాగించారు. ఒక్కొక్క ఎన్ కౌంటర్ ఘటనలో 17 మంది ఆదివాసీలు మరణించారు. ఇందులో స్కూలుకు వెళుతున్న మైనర్ బాలురు 5గురు ఉన్నారు. దానిపై ఏర్పాటు చేసిన జస్టిస్ అగర్వాల్ ఏక సభ్య కమీషన్ కూడా ఇది ఎన్ కౌంటర్ కాదని స్పష్టం చేసింది. 2011 నుండి ఆపరేషన్ గ్రీన్హంట్ రెండవ దశ అమలవుతూ వస్తుంది. ఈ కాలంలో ఆదివాసీల అక్రమ అరెస్టులు నిర్విరామంగా కొనసాగాయి. సుక్మా, దంతెవాడ, జగల్పూర్, రాయపూర్ జైళ్ళన్నీ ఆదివాసీలతో నింపబడ్డాయి. అందరిపై ఉపా కేసులు నమోదు కాబడ్డాయి. చత్తీస్ఘడ్ ప్రత్యేక భద్రతా చట్టం కేస్ కూడా మోపబడింది. 2017 నుండి ఆపరేషన్ సమాధాన్ పేరుతో డ్రోన్లతో దాడి ప్రారంభించారు. ఈ స్థితిలోనే అక్కడ ఉన్నటువంటి జర్నలిస్టులకు పత్రికా స్వేచ్ఛ లేకుండా పోయింది. ఇది 1990లో అప్పుడున్న కలెక్టర్ ఎట్లయితే అడవిలోకెళ్ళి ఎవరు వార్తలు సేకరించినా గాని వారిని కాల్చి పారేయండని బహిరంగంగా మాట్లాడిన స్థితి నేడు అమలవుతున్నది. అందులో భాగంగానే చత్తీస్ ఘడ్లో జరిగిన రహదారి అవినీతి కేసును బయటకు తీసినందుకు ముఖేస్ చంద్రాకర్ అనే యువ జర్నలిస్టును అత్యంత కిరాతకంగా గుండెను బయటకు తీసి కాలేయం నాలుగు ముక్కలుగా నరికి హత్య చేయడం అక్కడ ఎవరూ కూడా న్యాయం గురించి మాట్లాడొద్దని హెచ్చరించినట్లుగానే మనకు అర్థమవుతుంది. ఇది ఒక వైపు గతంలో ఉన్న ఐజి ఎస్ఆర్పి కల్లూరి కొనసాగించిన దాడినే నేడు ఉన్న ఐజి సుందర్ రాజ్ కొనసాగిస్తున్నాడు. కల్లూరి కాలంలో బిబిసి కాని అమ్నెస్టీ కాని చత్తీస్ ఘడ్ లో పర్యటించడానికి అవకాశం లేకుండా చేసి చత్తీస్ ఘడ్ ఆవలకు నెట్టేసిన చరిత్ర వారికుంది. అప్పుడే ఎడిటర్స్ గిల్డ్ అనే సంస్థ ఇక్కడ వార్తా సేకరణ అనేది పూర్తి ప్రమాదకరంగా మారిందని ప్రకటించారు. ఆ స్థితి నుండి చత్తీస్ఘడ్ ప్రాంతంలో బస్తర్ టాకీస్ పేరుతో, బస్తర్ జంక్షన్ల పేరుతో యూట్యూబ్ ఛానల్లు అక్కడ జరుగుతున్న ఎన్ కౌంటర్ దాడులను గాని హత్యాకాండలను గాని ప్రజలకు అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని కార్పొరేట్లకు పూర్తిగా కొమ్ము కాస్తున్న డబుల్ ఇంజన్ సర్కార్లు ముఖేష్ చంద్రాకర్ను హత్య చేయించారు. జనవరి 1, 2024 నుంచి ప్రారంబమైన ఆపరేషన్ కగార్ 6 నెలల పాప మంగ్లీ సోడి నుంచి ప్రారంభమైంది. ఆమె బీజాపూర్ జిల్లా ముద్దాం గ్రామానికి చెందిన పాప. పోలీసులు కాల్పులు జరిపి 6 నెలల పాపను చంపేసి ఎన్ కౌంటర్ ప్రకటిస్తారు. తల్లి ఎక్కడ నిజం చెబుతుందో అని బిడ్డ అంత్యక్రియలకు రానీయకుండా దూరం పెడతారు. ఇది అక్కడ జరుగుతున్నటువంటి ఆపరేషన్ కగార్ యొక్క నిజ స్వరూపం, 7 ఫిబ్రవరి 2024 న గోందోడు గ్రామంలో ఎన్ కౌంటర్ ఒకరి మృతి, చంద్రన్ అనే వ్యక్తి గోందోడు గ్రామంలో ముందే పట్టుకొని అతనిని రాత్రంతా తీవ్ర చిత్రహింసలకు గురి చేసి ఉదయం 6 గంటలకే కాల్చి చంపేసి ఎన్ కౌంటర్గా ప్రకటించారు. 24 ఫిబ్రవరి 2024 సుక్మ జిల్లా బూర్గులంకలో ఎన్ కౌంటర్ ఒకరి మృతి చెందినట్లుగా ప్రకటించారు. ఇది సుక్మా జిల్లాకు చెందినవాడిగా అతన్ని కూడా ఇంటి దగ్గరే పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురి చేసి ఉదయం 6 గంటలకే కాల్చి చంపేసి ఎన్కౌంటర్ ప్రకటించారు. 19 మార్చి 2024 కోళ్ళమార్కలో జరిగిన ఎన్ కౌంటర్లో నలుగురు మరణించారని ప్రకటించారు. గడ్చిరోలి జిల్లా ఐరి తాలుకా కోళ్ళమార్క్ అడవిలో నలుగురిని పోలీసులు ప్రాణాలతో పట్టుకొని విషం పెట్టి క్రూరంగా హింసించి ఉదయం 6 గంటలకు కాల్చి చంపి ఎప్పటిలాగే ఎదురుకాల్పుల్లో చనిపోయినట్లు ప్రకటించారు. శవాలను కూడా మాయం చేశారు. 27 మార్చి 2024 న బీజాపూర్ జిల్లా చీపురుబట్టి ఎన్ కౌంటర్ లో ఆరుగురు మరణించారు, అందులో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు. బీజాపూర్ జిల్లా చీపురుబట్టి గ్రామ సమీపంలో ఇద్దరు నిరాయుధంగా అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో వారిని పట్టుకొని తీవ్రంగా చిత్రహింసలు పెడుతుంటూ గ్రామస్తులు తిరగబడ్డందుకు అందులో నుండి ఇద్దరు మహిళలపై అత్యాచారం చేసి, నలుగురిని చంపి ఈ ఎన్ కౌంటర్ లో 6 గురి చనిపోయినట్లుగా చిత్రించారు. 2 ఏప్రిల్ 2024 బీజాపూర్ కోర్చెల్ ఎన్కౌంటర్ 13 మందిని ఎన్ కౌంటర్ చేశారు. ఇందులో ముగ్గురు మాత్రమే ఎదురుకాల్పుల్లో చనిపోయారు. మిగతావారు నిరాయుధంగా దొరికిన గ్రామస్తులు, మావోయిస్టులు. 6 ఏప్రిల్ 2024, బీజాపూర్ జిల్లా ఊసూర్ కర్రిగుట్ట ఎన్ కౌంటర్ లో ముగ్గురుమరణించినట్లుగా ప్రకటించారు. 16 ఏప్రిల్ 2024 కాంకేరి జిల్లా చోటా బెటియా పోలీస్ స్టేషన్ పరిధిలో కల్పర్ అపటోలా అడవిలో జరిగిన ఎదురు కాల్పులు జరిగాయి. అందులో 29 మంది మరణించారు. అందులో 15 మంది మహిళలు, 14 మంది పురుషులు మరణించారని హరగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ ఎదురు కాల్పులలో 12 మంది మరణించారు. గాయాలతో దొరికిన ఆరుగురిని పోలీసులు పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. అంతేకాక మరో 11 మందిని వెంటాడి పట్టుకొని ఊళ్ళో ఉన్న అమరుల స్తూపం వద్దకు తీసుకెళ్ళి ఒక్కొక్కరిని కాల్చి చంపారు. 30 ఏప్రిల్ 2024 టెకెమెటా కాకూర్ ఎన్ కౌంటర్, 10 మంది హత్య. మే 10 న ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గంగులూరులో ఎన్ కౌంటర్ – 12 మంది మృతి. వీళ్లందరూ గ్రామస్థులేనని ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీసోరి బీజాపూర్ కలెక్టర్ వద్దకు ఆదివాసి మహిళలను తీసుకువెళ్లి నిలదీస్తున్న వీడియో మన ముందుకు వచ్చిన నేపథ్యంలో ఇది బూటకపు ఎన్ కౌంటర్ గా భావిస్తున్నాం. మే 13 న ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో 2 చిన్నపిల్లల మృతి. ఇంకా ఎన్ కౌంటర్ హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎన్ కౌంటర్ అంటే గంటో రెండు గంటలు కాదు, రెండు నుంచి ఐదు రోజులుగా ఎన్ కౌంటర్ హత్యాకాండలు కొనసాగుతూనే ఉన్నాయి. 10 నుంచి ప్రారంబమవుతున్న హత్యాకాండలు 50 వరకు వెళుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రఘునాథపాలెంలె ఆరుగురు, ములుగు జిల్లా చల్పాక ఎన్కౌంటర్లో ఏడుగురుతో పాటు ఇప్పటికి తెలంగాణలో 26 మంది హత్యగావించబడ్డారు. ఇలా చత్తీస్ ఘడ్ ప్రాంతంలోనే కాక తెలంగాణ ప్రాంతంలో కూడా కగార్ హత్యాకాండ ఎన్ కౌంటర్ రూపంలో కొనసాగుతుంది. 50 ఏళ్ళుగా ఎన్ కౌంటర్ హత్యలు ప్రభుత్వ హత్యలుగానే హక్కుల సంఘాలు ప్రకటిస్తున్నాయి.. ఆ విధంగానే నిజనిర్ధారణ నివేదికలు కూడా ప్రజలకు అందిస్తున్నాయి. కానీ ఆపరేషన్ కగార్ హక్కుల సంఘాలను కగార్ హత్యాకాండలపై నిజ నిర్ధారణలు చేసే అవకాశం కల్పించకుండా పూర్తి నిర్బంధాన్ని అములు చేస్తూ ఏకపక్షంగా ఎనౌకౌంట్ల పేరుతో హత్యలను కొనసాగిస్తున్నారు. నిజమైన ఎన్కౌంటర్లయితే నిజనిర్ధారణలు చేయడానికి ఎందుకు ప్రభుత్వాలు భయపడుతున్నాయి. దీంతోనే మనకర్థమవుతుంది ఆదివాసీలను ఉద్యమకారులను పట్టుకొని చిత్రహింసలకు గురి చేసి ఎన్కౌంటర్లుగా ప్రకటిస్తున్నారు. అందు వలనే ఈ జరిగిన 300పైగా ఎన్కౌంటర్ హత్యలన్నింటిని కూడా ప్రభుత్వ హత్యలుగానే మనందరం పరిగణించాలని ఆపరేషన్ కగార్ను నిలిపివేయడానికి దాని పేరుతో జరుగుతున్న హత్యాకాండలను నిలువరించడానికి మన వంతుగా బాధ్యత పడదామని దీనికి ప్రజలు ప్రజాసంఘాలు ప్రజాస్వామిక వాదులు కలిసి రావాలని హక్కుల సంఘాలుగా పిలుపునిస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ కగారు వెంటనే ఆపివేయాలని, దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడం కోసం ఎంఒయులను కుదుర్చుకొని కొనసాగిస్తున్న హత్యాకాండలను వెంటనే నిలిపివేయాలి. ఎంఒయులను రద్దు చేయాలని అదేవిధంగా ఏడాది కాలంగా జరిగిన, జరుగుతున్న అన్ని ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను చికోటి ప్రవీణ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార కార్తీక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారయ్య కుటుంబానికి చేయూత



చండూరు, జనవరి 25, తెలంగాణ సేన న్యూస్: చండూరు హైస్కూల్లో తాత్కాలిక స్వీపర్ గా పనిచేసి ఇటీవల మరణించిన తమ్మడ బోయిన మారయ్య కుటుంబానికి చండూరు హై స్కూల్ మనబడి మన చేయూత కార్యక్రమ నిర్వాహకులు ఆర్థిక సహకారం అందించారు. హైస్కూల్లో గతంలో పని చేసిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు 38350 రూపాయలు పోగు చేసి వారికి అందించారు. పేద కుటుంబానికి చెందిన మారయ్యకు సహకరించడం తృప్తిగా ఉందని, మన బడి మన చేయూత కార్యక్రమ పూర్వ విద్యార్థులకు, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంట వెంకటేశ్వర్లు, కళ్ళెం వెంకటరెడ్డి, బొమ్మరబోయిన సైదులు, ఎస్కే మజీద్,బావుండ్ల వీరేశం, రాపోలు యాదగిరి, కే. కరుణాకర్ రెడ్డి, మద్దోజు సుధీర్ బాబు, కె.సతీష్, ఆదిమళ్ళ రాజు, కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేసిన బస్తీవాసులు...

**- బోర్డు నామినేటెడ్ సభ్యుడు జయ రామకృష్ణను సన్మానించిన బస్తీవాసులు..**




కంటోన్మెంట్ తెలంగాణ సేన న్యూస్ 25 : కంటోన్మెంట్ రెండవ వార్డ్ ఇందిరమ్మ నగర్ ట్రాన్స్ ఫార్మర్ గల్లీలో సీసీ రోడ్డు నిర్మించినందుకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసి బోర్డు మెంబర్ జన్యావుల రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. రెండవ వార్డులోని ఇందిరమ్మ నగర్, ట్రాన్స్ ఫార్మర్ బస్తీకి చెందిన స్థానికులు కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణను తమ కాలానికి రావాలని ఆహ్వానించగా శనివారం ఆయన బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో బస్తిబాట కార్యక్రమంలో ఈ బస్తీలో పర్యటించినప్పుడు సరైన రోడ్డు లేక స్థానికులు ఇబ్బంది పడ్డారు. నాడు వారికి రోడ్డు నిర్మాణం చేస్తానని మాటిచ్చి పని పూర్తి చేశాను. నేడు ఈ రోడ్డుమీద నడుస్తుంటే ఆనందంగా ఉందని అలాగే ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం స్థానికులు రామకృష్ణకు కృతజ్ఞతగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు బీజేపీ అధ్యక్షులు శ్రవణ్, సీనియర్ నాయకులు మాదారపు అశోక్, చిట్టిబాబు, శ్యామ్, మమత, జై యాదవ్, జగన్, మల్లేష్, ఇర్ఫాన్, రేఖా, సతీష్, స్థానికులు సుధాకర్, సిద్దు, ప్రవీణ్, కిట్టు,కృష్ణ, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 4 వ వార్డ్ కౌన్సిలర్ అర్చన శివకుమార్ కు ఘన సన్మానం



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి వైస్ చైర్మన్ జఖీయిద్దీన్, కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో 4 వ వార్డ్ కౌన్సిలర్ అర్చన శివకుమార్ కు శాలువాతో సత్కరించి మేముంటో అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా విశేష సేవలు అందించి ప్రజల మన్నన పొందిన కౌన్సిలర్ అర్చన శివకుమార్ అభినందనీయులు అని అన్నారు

# బి ఎస్ పి కోహెడ సెక్టార్ అధ్యక్షులు గా శీలం అంగద్ కుమార్ నియామకం



మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్ : తుర్కయంజాల్ మున్సిపాలిటీ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ కోహెడ గ్రామానికి చెందిన శీలం అంగద్ కుమార్ ని కోహెడ సెక్టార్ అధ్యక్షులు గా ప్రకటించి నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ. బహుజన రాజ్యాధికార సాధనలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో 24వార్డు లలో నీలి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు, మున్సిపాలిటీ లో త్వరలో బూత్ కమిటీ లను పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు లపంగి రాజు, సీనియర్ నాయకులు బూతం రమణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చిత్తారమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కూన శ్రీనివాస్ గౌడ్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: గాజులరామారంలోని శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తజనం కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమాన్ని కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆర్ బాలరాజ్, శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జి నరసింహ, ఆర్ నరసింహ, సంజీవరెడ్డి, మల్లేష్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ పాలకవర్గాన్ని మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు, అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రగతి నివేదిక బుక్స్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు రుణపడి ఉంటామని మాకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, ఐదు సంవత్సరాల కాలంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం




సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి వైస్ చైర్మన్ జఖీయిద్దీన్, కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో 2 వ వార్డ్ కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డికి శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ 2 వ వార్డ్ కౌన్సిలర్ గా విశేష సేవలు అందించి ప్రజల మన్నన పొందిన కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అభినందనీయులు అని అన్నారు

# ఓటర్ దినోత్సవ ర్యాలీ



చండూరు., జనవరి 25, తెలంగాణ సేన న్యూస్: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం తహసిల్దార్ దశరథ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. చండూరు తహసిల్దార్ కార్యాలయం నుంచి మున్సిపాలిటీలోని పలు వీధుల గుండా విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దశరథ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల డి.టి ఇజాక్, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది డిగ్రీ కళాశాల, హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఇందిరాపార్క్ హైదరాబాద్ వద్ద భారీ ధర్నా

**- గూడూరు హరికుమారి ని కఠినంగా శిక్షించి రిమాండ్ కు పంపాలి**

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్: సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ప్రెసిడెంట్ మంజుష గారిని సఫిల్ గూడ, సీతారాం నగర్, ఆర్తి ఎన్క్లేవ్ లో నివాసం ఉంటున్న గూడూరు హరికుమారి, అదే ఆర్తి ఎన్ క్లేవ్ లో నివాసం ఉంటున్న మంజుష ని దళిత మహిళ కావడంతో కులం పేరుతో దూషిస్తూ, మానసికంగా వేధిస్తున్నది గూడూరు హరి కుమారి పై గతంలో నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్లో సిఐ కి, ఆ పరిధిలో గల ఏసీపీ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. వారు ఎస్సీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ , బైండోవర్ చేసినప్పటికీ, మూడు ఎఫ్ఐఆర్ కేసులు, పిటీ కేసులు పెట్టినప్పటికీ ఆమెలో మార్పు రాకపోగా మా నేషనల్ ప్రెసిడెంట్ మంజూష గారిని ఈ మధ్యనే చంపాలని ప్రయత్నం చేయడం కూడా జరిగింది. కరెంటు పాస్ చేసి చంపాలని ప్రయత్నం చేయడం, దారిలో వేడి నీళ్లు పోయడం, సర్పు నీళ్లు పోయడం, అడ్డంగా నుంచుని కొట్టడం, తిట్టడం, భయంకరంగా కులం పేరుతో దూషిస్తూ చిత్రహింసలకు గురి చేయడంతో మా నేషనల్ ప్రెసిడెంట్ మంజూష గారు ప్రాణ భయంతో వణికి పోతున్నారు కావున పోలీస్ డిపార్ట్మెంట్, రాష్ట్ర సీఎం, మంత్రులు, జడ్జి గారు, జిహెచ్ఎంసి అధికారులు స్పందించి, ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు స్పందించి ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం గూడూరు హరి కుమారిని తక్షణమే పోలీస్ డిపార్ట్మెంట్ స్పందించి, కస్టడీలోకి తీసుకొని, రిమాండ్కు పంపించి కంచర్ల మంజూష గారికి న్యాయం చేయగలరని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో సింగరాజు శ్యామల, భోగినేని వరలక్ష్మి, బత్తుల సుజాత, వేముల స్వరూప, మైల సురేఖ, యాసమ్ ఈశ్వరమ్మ, నాగ బత్తుల మంగాదేవి, కొత్తపల్లి శారదా, గైని లక్ష్మీబాయి, దమ్మక్క, రాజేశ్వరి, లక్ష్మి, రేఖ, రేణుక, శ్రీలత, స్నేహ, శిరోమణి, నిర్మల, నాగమణి, పద్మ, రాధా, మిరియాల నాగమణి, సుజాత, రాణి, లక్కోజు వెంకటలక్ష్మి, సంధ్యా , పూనేం సీతక్క, శాంత కుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి వచ్చేది బిజెపి, ఆర్ఎస్ఎస్,బిఆర్ఎస్ కార్యకర్తలే :పిడమర్తి రవి



ఇబ్రహీంపట్నం, తెలంగాణ సేన మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి వచ్చేది బిజెపి ఆర్ఎస్ఎస్ బిఆర్ఎస్ కార్యకర్తలే అని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు . ఎస్సీ వర్గీకరణ చేయడం కృష్ణ మాదిగకు బిజెపి పార్టీకి ఇష్టం లేదని వర్గీకరణ ఆపడానికి లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమం చేపట్టారని అన్నారు. సందర్భంగా శనివారంన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయి సమావేశం తుర్కయంజాల్ లోని తులిప్స్ గ్రాండ్ హోటల్లో మాదిగ జేఏసీ ఇంచార్జ్ నరాలు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ మాదిగ జేఏసీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో విద్యార్థి యువగర్జన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా వేలాది మాదిగలు వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. 30 ఏళ్ల క్రితం పెట్టిన ఏడు శాతం డిమాండ్ ఇప్పుడు పెరిగిన జనాభా సరిపడదని తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు 12 శాతం ఉన్నారని. అదేవిధంగా జిల్లాలవారీగా వర్గీకరణ చేయాలని అన్నారు. కొన్ని జిల్లాలలో మాదిగలు అధిక సంఖ్యలో ఉన్నారని వారి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సుముచితంగా ఉందని దాని అడ్డుకునే భాగంలో మందకృష్ణ మాదిగ ఎంతో కష్టపడి కార్యక్రమాలు చేస్తున్నారని వర్గీకరణ కావడం కృష్ణ మాదిగ ఇష్టం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి శ్యామ్, లపంగి రాజు, ఏర్పుల యాదగిరి ఇవన్ రావ్ , నరాల నరేందర్,దాసరి ప్రకాష్, ఆక శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మదన్న కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్




ఎల్లారెడ్డి, తెలంగాణ సేన న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన మదనన్న కబడ్డీ పోటీలలో గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే మదన్మోహన్ చేతుల మీదుగా మొదటి బహుమతి 51,000 హాజీపూర్ తండా రెండో బహుమతి 21,000 ఎల్లారెడ్డి మూడవ బహుమతి 11,000 రూపాయలు జాయింట్ టీం భిక్కనూరు మరియు పెద్దారెడ్డి బహుమతులతో పాటు ప్రైజ్ మనీ అందజేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ మదనన్న కబడ్డీ పోటీలను చాలా గొప్పగా నిర్వహించారని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గారిని అభినందించారు.... అలాగే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు దిశగా కృషి చేస్తున్నానని అలాగే ఇంటర్నేషనల్ సిమ్మింగ్పూల్ కూడా ఏర్పాటు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ కు ఘన సన్మానం



కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ సేవలు అభినందనీయం అని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి వైస్ చైర్మన్ జఖీయిద్దీన్, కమిషనర్ నర్సయ్య ఆధ్వర్యంలో 12 వ వార్డ్ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ కు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ 12 వ వార్డ్ కౌన్సిలర్ గా విశేష సేవలు అందించి ప్రజల మెప్పు పొందిన యువ నాయకుడు అత్తెల్లి శ్రీనివాస్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని,మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్న నాయకుడు అత్తెల్లి శ్రీనివాస్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గం,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు వెయ్యిల గొంతులు.. డప్పు దరువు వేస్తున్న సట్ల అంజలి



హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ లక్ష డబ్బులు వెయ్యిల గొంతులు కార్యక్రమంలో భాగంగా శనివారం దరువు అంజన్న అధ్యక్షతన గండి మైసమ్మ చౌరస్తా లో బీసీ కవులు కళాకారులు, దళిత బహుజన నాయకుల సమక్షంలో అంజన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమంలో ఎస్సీ. ఎస్టీ. ఓ బి సి మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు సట్ల అంజలి పాల్గొని డప్పు చేతబట్టి డప్పు దరువులు వేస్తూ విజయవంతం గా నిర్వహించిన. సట్ల అంజలి. దుడ్డు రాహుల్ , మేకల నరసింహులు, మంచింటి అంజన్న, యాదగిరి, డప్పు రామస్వామి, ఎమ్మార్పీఎస్ రవి, దూలపల్లి కుమార్,వెంకటేష్,స్వామి, తదితరులు లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



# వారానికి 90గంటల పని ఆచరణ సాధ్యం కాదు

ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని ఇటీవల ఎల్అండ్‌టి ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యానించారు. గతంలో ఇన్ఫోసిస్ ఛైర్మన్ నారాయణ మూర్తి కూడా వారానికి 70 గంటలు పనిచేయాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై పలు కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తీవ్రంగా విమర్శించాయి. ఈ నేపథ్యంలో వర్క్ – లైఫ్‌ని బ్యాలెన్స్ చేసుకోవడానికి రోజుకు 8–9 గంటలు పనిచేస్తే చాలని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఓ అదర్ పూనేవాలా చెప్పారు. తాజాగా ఆయన ప్రముఖ మీడియా ఛానెల్ బిజినెస్ ఇండియాతో మాట్లాడుతూ%ొ% 'మానవులు ఉత్పాదకతలో 8–9 గంటలే పనిచేయగలరు.

కొన్నిసార్లు అంతకుమించి పని చేయవచ్చు. అంతవరకు బాగానే ఉంటుంది. అప్పుడప్పుడు అదనంగా కొన్నిగంటలు పనిచేసినా ఇబ్బంది ఉండదు. కానీ ప్రతిరోజూ.. మండే టు సండే ఆఫీసులో అలా పనిచేయలేరు. అది ఆచరణ సాధ్యం కానిది' అని అన్నారు. అలాగే పనిగంటలపై ఇటీవల వ్యాఖ్యానించిన సుబ్రహ్మణ్యన్, నారాయణమూర్తిలు కూడా 365 రోజులూ పని చేసి ఉండకపోవచ్చు అని పూనేవాలా అన్నారు. అయితే ఉద్యోగులందరూ కష్టపడి పనిచేయాలన్నదే వారి ఉద్దేశం అయివుండొచ్చునని పూనేవాలా చెప్పారు.

# డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,413 కోట్లు




డాక్టర్ రెడ్డీస్ లేబోరేటరీస్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.1,413 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికం (రూ.1,379 కోట్లు) తో పోల్చితే లాభం 2 శాతం వృద్ధి చెందింది. త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం రెవెన్యూ రూ.7,215 కోట్ల నుంచి రూ.8,359 కోట్లకు పెరిగింది. ఇటీవల కొనుగోలు చేసిన నికోటిన్ రీప్లేసమెంట్ థెరపీ (ఎన్ఆర్‌టీ) వ్యాపారంతో పాటు కొత్త ఔషధాల విడుదల, నిర్వహణపరంగా సామర్థ్యాలను మెరుగుపరుచుకోవటం ఎంతగానో కలిసి వచ్చిందని డాక్టర్ రెడ్డీస్ కో ఛైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ తెలిపారు. అంతేకాకుండా అఫర్డబిలిటీ, నవకల్పనలపై దృష్టి పెట్టడం ద్వారా రోగుల అవసరాలను తీర్చేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్ఆర్‌టీ వ్యాపారం నుంచి అదనంగా రూ.605 కోట్ల రెవెన్యూ రావటం కలిసివచ్చిందని కంపెనీ తెలిపింది. డిసెంబరు త్రైమాసికంలో ఉత్తర అమెరికా వ్యాపారం స్వల్పంగా 1 శాతం వృద్ధితో రూ.3,349 కోట్ల నుంచి రూ.3,383 కోట్లకు పెరిగిందని డాక్టర్ రెడ్డీస్ తెలిపింది. మరోవైపు యూరప్ వ్యాపారం ఏకంగా 143 శాతం వృద్ధితో రూ.497 కోట్ల నుంచి రూ.1,210 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది. ఇదే సమయంలో భారత్‌లో అమ్మకాలు కూడా రూ.1,180 కోట్ల నుంచి రూ.1,346 కోట్లకు పెరగగా వర్ధమాన మార్కెట్లలో విక్రయాలు 12 శాతం పెరుగుదలతో రూ.1,436 కోట్లకు చేరుకున్నాయని తెలిపింది. డిసెంబరు త్రైమాసికంలో ఆర్ అండ్ డీ వ్యయాలు రూ.665.80 కోట్లుగా ఉన్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. కంపెనీ మొత్తం ఆదాయాల్లో ఇది 8 శాతానికి సమానమని పేర్కొంది. కంపెనీకి చెందిన ప్రస్తుత ఔషధాల పోర్ట్‌ఫోలియోను మరింత పటిష్ఠం చేయటంతో పాటు కీలకమైన వ్యాపారాలైన జెనరిక్స్, ఏపీఐలపై మరింత దృష్టి పెట్టనున్నట్లు డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఎంవీ నరసింహం తెలిపారు. అంతేకాకుండా వ్యూహాత్మక విభాగాలైన కన్స్యూమర్ హెల్త్, ఇన్నోవేటివ్ ఉత్పత్తులు (డిజిటల్ థెరాప్యుటిక్స్, ప్రత్యేకమైన మాలిక్యూల్స్), బయోసిమిలర్స్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నట్లు చెప్పారు. ఇందుకు తగ్గట్టుగానే ఆర్ అండ్ డీపై పెట్టుబడులు పెంచుకుంటూ వస్తున్నట్లు నరసింహం తెలిపారు.

# పాలమూరు జిల్లా లో పర్యటించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



మహబూబ్ నగర్, తెలంగాణ సేన న్యూస్ : పాలమూరు జిల్లా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అంబేద్కర్ సమ్మిదాన్ గౌరవ అభియాన్ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం రాణి పేట గ్రామంలో అంబేద్కర్ కాలనీలో బస్తీ సంపర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అక్కడున్న ప్రజలకు తెలియజేశారు. మహబూబ్ నగర్ పట్టణం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం పత్రిక సమావేశంలో పాల్గొన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి గడపగడపకు తీసుకోవాల్సిందిగా కార్యక్రమంలో సి నాయకులకు సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ ని అనేక సందర్భాల్లో అవమానపరిచారని ప్రజలకు తెలియజేశారు అనంతరం ఎస్సీ మోర్చా జిల్లా ముఖ్య నాయకులతో భవిష్యత్ కార్యక్రమం గురించి చర్చించారు... ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ ఎడ్ల కృష్ణ, కొండన్న, బిజెపి అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకిషన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు, ఎస్సీ మోర్చా మిడ్జిల్ మండల అధ్యక్షులు ఆంజనేయులు బిజెపి మండలా మిడ్జిల అధ్యక్షులు నరేష్ నయిక, మిడ్జిల్ మండల నాయకులు వాసుదేవ్,ఎల్లయ్య, మోహన్ నయిక, జంగయ్య ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవస్థను BRS ఆగం చేసింది: మంత్రి పొన్నం

**కేంద్ర సహకారం లేకున్న సంక్షేమ పథకాలు ఆగవు**
**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉద్యోగాలు: కే ఎల్ ఆర్**
**సమస్యలు లేని నియోజకవర్గంగా మహేశ్వరం: కిచ్చెన్న**
**90 అభివృద్ధి పనులకు 17చోట్ల శంకుస్థాపనలు**

మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్ ఫోర్త్ సిటీలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్ మెంట్, బీసీ వెల్ఫేర్ కు సంబంధించిన అన్ని వ్యవస్థలను ఏర్పాటు చేస్తామని మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, %ాణఖీ% రూ.10కోట్ల విలువైన శంకుస్థాపనలు మంత్రి పొన్నం, కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయటంపై మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2లక్షల రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసాపై అర్హులందరికీ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కృషి వల్ల మహేశ్వరం నియోజకవర్గానికి వచ్చిన రూ.10కోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ తో కాలనీల అభివృద్ధి జరుగుతుందన్నారు మంత్రి ప్రభాకర్. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలు లేని మహానగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించేందుకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదలు తెలిపారు. తెలంగాణ ఉద్యమం కోసం పోరాటం చేసిన పొన్నం రావటం సంతోషమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు



త్వరలో ఇస్తామని భరోసా ఇచ్చారు కేఎల్ఆర్. పేదలందరికీ రేషన్ షాపుల ద్వారా త్వరలోనే సన్నబియ్యం ఇవ్వటం జరుగుతుందన్నారు కిచ్చెన్న. ఇల్లు లేని నిరుపేద అమ్మలు లేని నియోజకవర్గంగా మహేశ్వరాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. మంత్రివర్యులు పొన్న ప్రభాకర్ కార్యక్రమాలను జయప్రదం చేసిన పార్టీ నాయకులు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా పలు కమిటీ ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణకు న్యాయవాదుల మద్దతు






హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ : ఎస్సి వర్గీకరణ ప్రజాస్వామిక హక్కు అని, వర్గీకరణను అమలు చేసేందుకు మరో ఉద్యమం చేయాలని హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రఘునాథ్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఆయన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ అడ్వాకేట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణకు మద్దతుగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, ఆ తీర్పును అమలు చేసేందుకు మళ్ళీ పోరాటం చేయాలని తెలిపారు. మందకృష్ణ మాదిగ ఎస్సి వర్గీకరణ కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకం అని అన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సి వర్గీకరణ ఉద్యమాలే కాకుండా అన్ని వర్గాల ప్రజల సమస్యల పై స్పందించి ఉద్యమించారని అన్నారు. ఎస్సి వర్గీకరణకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని రఘునాథ్ పేర్కొన్నారు. అడ్వకేట్ జేఏసీ సభ్యులు కొమ్ము ప్రవీణ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పృథ్వి రాజ్ తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్..




వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి. ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు. ఏడాది మీ వేతన సంపాదన 10 లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతారకైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు. వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఆదాయం కూడా పెద్దగా పెరగడం లేదు. ప్రజల్లో ఉన్న ఈ అసంతృప్తిని చల్లార్చేందుకు, మార్కెట్‌లో డిమాండ్‌ను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తులు చేస్తున్నట్లు గట్టిగానే ప్రచారం జరుగుతోంది. అయితే ఫిబ్రవరి ఒకటి విడుదల ఎలా ఉంటుందన్నది ఇప్పుడు అసలు పాయింట్.

# అద్భుతమైన ఫీచర్లతో క్రెటా ఎలక్ట్రిక్ కార్





ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ క్రెటా అద్భుతమైన ఫీచర్లతో వినియోగదారులను బాగా ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ కారు ప్రత్యేకతలు ప్రతి ఒక్కరిని ఆకర్షిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగిపోయిన విషయం తెలిసిందే. ద్విచక్ర వాహనాలు మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ కార్ల వినియోగం కూడా పెరిగింది. దానికి అనుగుణంగా ఇప్పటికే చాలా రకాల కంపెనీలో మార్కెట్లోకి ఎన్నో రకాల ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ప్రముఖ ఆటోమొబైల్ తయారీ సంస్థ హ్యుందాయ్ కంపెనీ నుంచి క్రెటా ఎలక్ట్రిక్ అనే కారు విడుదల అయ్యింది. ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిట్ గ్లోబల్ ఎక్స్ పో 2025లో క్రెటా ఎలక్ట్రిక్ కారును హ్యుందాయ్ విడుదల చేసింది. 42 కేడబ్ల్యూహెచ్, 51.4 కేడబ్ల్యూహెచ్ అనే రెండు రకాల బ్యాటరీ ప్యాక్ లతో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ కారును పూర్తిగా 42 కేడబ్ల్యూహెచ్ తో చార్జ్ చేస్తే 390 కిలో మీటర్లు ప్రయాణిస్తుందట. అలాగే 51.4 కేడబ్ల్యూహెచ్ మోడల్ కారులో 473 కిలో మీటర్లు ప్రయాణం చేయవచ్చుట. 11 కేబ్ల్యూ ఏసీ చార్జర్ తో 4 నుంచి 4.30 గంటల్లోపు బ్యాటరీలను చార్జింగ్ చేసుకోవచ్చు. అదే 50 కేడబ్ల్యూ డీసీ ఫాస్ చార్జర్ తో గంటలో పది నుంచి 80 శాతం, 100 కేడబ్ల్యూ డీసీ ఫాస్ట్ చార్జర్ తో 39 నిమిషాల్లో చార్జింగ్ అవుతుందట. ఈ కారు మనకు హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ కారు ఎగ్జిక్యూటివ్, స్మార్ట్, స్మార్ట్, ప్రీమియం, ఎక్సలెన్స్ లాంగ్ రేంజ్ వంటి ఐదు రకాల వేరియంట్ లలో లభిస్తుందట. వీటిలో స్మార్ట్, ప్రీమియం, ఎక్సలెన్స్ లాంగ్ రేంజ్ వేరియంట్లను ఎంచుకున్న ఖాతాదారులు 11 కేడబ్ల్యూ కనెక్ట్ చేయబడిన వాల్ బాక్స్ చార్జర్ ను ఇన్ స్టాలేషన్ తో సహా రూ.73 వేలకు పొందవచ్చుట. వేరియంట్ల వారీగా ధరల వివరాలు ఇలా ఉన్నాయి. మరి ఆ వివరాల్లోకి వెళితే.. ఎగ్జిక్యూటివ్ 42 కేడబ్ల్యూహెచ్ రూ.17.99 లక్షలుగా ఉంది. స్మార్ట్ 42 కేడబ్ల్యూహెచ్ రూ.18.99 లక్షలు కాగా, స్మార్ట్ 42 కేడబ్ల్యూహెచ్ రూ.19.49 లక్షలుగా ఉంది. ఇక ప్రీమియం 42 కేడబ్ల్యూహెచ్ రూ. 19.99 లక్షలుగా ఉంది. స్మార్ట్ 51.4 కేడబ్ల్యూహెచ్ రూ.21.49 లక్షలు కాగా, ఎక్సలెన్స్ లాంగ్ రేంజ్ 51.4 కేడబ్ల్యూహెచ్ రూ.23.49 లక్షలుగా ఉంది.

# ఉబెర్, ఓలాలకు నోటీసులు




ఉబెర్, ఓలా యాప్‌లు చాలా ఫేమస్. వీటిని నిత్యం కోట్లాది మంది వినియోగిస్తుంటారు. అయితే తాజాగా ఆ రెండు క్యాబ్ సర్వీసుల కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఉబెర్, ఓలాలకు కేంద్ర వినియోగదారుల శాఖ నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఎఫెక్టు వల్లే ఈ నోటీసులు ఇచ్చింది. ఉబెర్, ఓలా యాప్‌ల ద్వారా ప్రజలు కార్లు, ఆటోలు, బైక్ రైడ్‌లను బుక్ చేసుకుంటారు. మనం ప్రయాణించే దూరాన్ని బట్టి ఆ యాప్‌లు రైడ్ ధరను నిర్ణయిస్తాయి. అయితే ఈ ధర అనేది ఫోన్ రకాన్ని బట్టి మారిపోతోందని కేంద్ర వినియోగదారుల శాఖకు కంప్లయింట్స్ వెల్లువెత్తాయి. ప్రయాణ దూరం, రూట్ ఒక్కటే అయినా.. రైడ్ ధర ఐఫోన్లలో ఒక రకంగా, ఆండ్రాయిడ్ ఫోన్లలో మరో రకంగా చూపిస్తోందని ఆ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. తక్కువ రేటు ఫోన్లలో ఓ రకంగా, ఎక్కువ రేటు ఫోన్లలో మరో రకంగా రైడ్ ధరను చూపించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెటిజన్ల మధ్య వాడివేడి చర్చ సాగింది. చివరకు దీనిపై కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) చర్యలకు ఉపక్రమించింది. ఒకే ప్రయాణ సర్వీసుకు రెండు వేర్వేరు ధరలను ఎలా నిర్ణయిస్తున్నారో వివరణ ఇవ్వాలని ఉబెర్, ఓలాలను నిలదీసింది. ఒకే రూట్, ఒకే దూరానికి సంబంధించిన ప్రయాణ ధరల్లో వ్యత్యాసం ఉందని స్పష్టంగా అర్థమవుతోందని సీసీపీఏ వెల్లడించింది. ఛార్జీల విషయంలో నిజాయితీ, పారదర్శకతను తీసుకొచ్చేందుకు సరైన వివరణతో తమ ఎదుటకు రావాలని ఉబెర్, ఓలాలను సీసీపీఏ ఆదేశించింది. ఈ మేరకు వివరాలను తెలుపుతూ కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. ఇటీవలే ఢిల్లీకి చెందిన రిషబ్ సింగ్ అనే వ్యక్తి ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టాడు. "క్యాబ్ సర్వీసులు అందించే ఉబెర్ సంస్థ ఫోన్లను బట్టే కాదు, అందులో ఉన్న బ్యాటరీ పర్సంటేజీని బట్టి కూడా ఛార్జీల్లో వ్యత్యాసాన్ని చూపిస్తోంది. రెండు ఆండ్రాయిడ్, రెండు ఐఓఎస్ డివైజులను వినియోగించి దీన్ని మేం గుర్తించాం. అన్ని డివైజుల్లోనూ ఒకే అకౌంట్‌తో లాగిన్ అయి.. ఒకే ప్రదేశానికి రైడ్ బుక్ చేసినప్పుడు ఫేర్‌లో ఈ తేడాను గుర్తించాం" అని రిషబ్ సింగ్ రాసుకొచ్చాడు. ఈ తరహా ఫిర్యాదులపై సోషల్ మీడియాలో బాగా చర్చ జరగడంతో కేంద్ర సర్కారు రంగంలోకి దిగింది.

# అదానీకి శ్రీలంక సర్కారు షాక్!



విద్యుత్ కొనుగోలు ఒప్పందానికి సంబం?ధించి ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పిందన్న ఆరోపణలపై అమెరికాలో దర్యాప్తు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్‌నకు తాజాగా మరో షాక్ తగిలింది. ఆ ఆరోపణల నేపథ్యంలో శ్రీలంక కూడా తమ దేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ నిర్మిస్తున్న పవన విద్యుత్ ప్రాజెక్టులపై దర్యాప్తు ప్రారంభించినట్లు అంతర్జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎఫ్‌పీ కథనం పేర్కొంది. అంతేకాదు, గత ఏడాది మే నెలలో అదానీ గ్రీన్ ఎనర్జీతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ దేశ విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఈ విషయాన్ని ధ్రువీకరించారని తన కథనంలో వెల్లడించింది. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని మన్నార్, పూణెరిన్‌లో మొత్తం 484 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన పవన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు ఆ ప్రాజెక్టుల నుంచి ఉత్పత్తి చేసే విద్యుత్‌ను 20 ఏళ్ల పాటు కొనుగోలు చేసేందుకు ఆ దేశ మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అదానీ గ్రూప్ ఈ వార్తలను ఖండించింది. అవి పూర్తిగా తప్పుడు, పక్కదోవ పట్టించే కథనాలేనని తన ప్రకటనలో పేర్కొంది. "ప్రాజెక్టు పూర్తిగా రద్దు కాలేదు. సాధారణ సమీక్ష ప్రక్రియలో భాగంగా శ్రీలంక ప్రస్తుత ప్రభుత్వం గత సర్కారు హయాంలో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పంద చార్జీలను పునః సమీక్షించాలని నిర్ణయించింది. శ్రీలంక పునరుత్పాదక రంగంలో 100 కోట్ల డాలర్ల (రూ.8,600 కోట్లు) పెట్టుబడులు పెట్టడంతో పాటు ఆ దేశ హరిత ఇంధన రంగం, ఆర్థిక వృద్ధిని ముందుకు నడిపించే విషయంలో తమ గ్రూప్ కట్టుబడి ఉంద"ని అదానీ గ్రూప్ అధికారిక ప్రతినిధి పేర్కొన్నారు.

# బడ్జెట్‌కు ముందు హల్వా వేడుక ఎందుకు?



ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ను పార్లమెంట్ ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ 2025-26 తయారీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. అందులో భాగంగా హల్వా వేడుకను నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో పార్లమెంట్ నార్త్ బ్లాక్ లో ఈ వేడుకను నిర్వహించారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే వివిధ వర్గాల వారితో సమావేశమై.. బడ్జెట్ కూర్పుపై చేసిన కసరత్తు ముగిసింది. ఇక బడ్జెట్ కాపీలు ముద్రణకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుకను నిర్మలా సీతారామన్ ఘనంగా నిర్వహించారు.

కేంద్ర బడ్జెట్ కు సన్నాహకంగా చేసే సంప్రదాయ హల్వా వేడుకను ఢిల్లీలోని ఆర్థిక శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ హల్వా కలిపి ముద్రణా పనుల్లో పాల్గొనే ఉద్యోగులందరికీ పంచారు. ఇదిలా ఉంటే ఏటా బడ్జెట్‌కు ముందు సంప్రదాయం ప్రకారం కేంద్ర ఆర్థిక శాఖ కార్యాలయంలో హల్వా వేడుక నిర్వహిస్తారు. దీని వెనుక ఉన్న కారణం చూస్తే ఏటా బడ్జెట్ ప్రతులకు సంబంధించిన ముద్రణ వ్యవహారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అత్యంత గోప్యంగా ఉంచుతుంది. బడ్జెట్ ప్రతుల ముద్రణలో పాల్గొనే సిబ్బంది మొత్తం, ముద్రణ పూర్తి అయి, పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశ పెట్టే వరకూ వారంతా ఆర్థిక శాఖ కార్యాలయంలోని నార్త్ బ్లాక్ లోనే ఉంటారు. ఆ సమయంలో వారు ఇంటికి కూడా వెళ్లరు. వారు బయటి ప్రపంచంతో సంప్రదించేందుకు ఫోన్ కూడా అందుబాటులో ఉండదు. అయితే ముద్రణ పనిలో ఆర్థిక శాఖ సిబ్బంది నిమగ్నం కావడానికి ముందు వారికి తీపి తినిపించాలనే ఉద్దేశంతో హల్వా చేయడం ఆచారంగా వస్తోంది. హల్వాను భారతీయ ప్రత్యేక వంటకంగా పరిగణిస్తారు. అందుకే హల్వా తయారీతో బడ్జెట్ ప్రతుల ముద్రణ ప్రారంభిస్తారు. ఈ బడ్జెట్ పత్రాల ముద్రణ చాలా పకడ్బందీగా కొనసాగుతుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో నిఘా నీడలో ఆర్థిక మంత్రిత్వ శాఖ బేస్‌మెంట్‌లో ఉన్న ప్రింటింగ్ ప్రెస్ లో వీటిని ముద్రిస్తారు.

# చెక్కుపై నల్ల ఇంక్‌తో సంతకం చేయకూడదా?



చాలా మంది డబ్బుల విషయంలో ఇతరులకు చెక్‌ను ఇస్తుంటారు. చెక్‌పై సంతకం చేసేటప్పుడు రిజర్వ్ బ్యాంక్ నియమ నిబంధనలు రూపొందించింది. అయితే సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. చెక్‌పై బ్లాక్ ఇంక్ పెన్‌తో సంతకం చేస్తే చెల్లదని, అలా చేయకూడదని వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. అందులో కొన్ని నిజాలు ఉంటాయి.. మరి కొన్ని అబద్ధాలు కూడా ఉంటాయి. వీటితో పాటు తప్పుడు సమాచారం కూడా సృష్టించి ప్రచారం చేస్తున్నారు. అయితే చెక్కుపై నల్ల సిరాతో సంతకం చేయకూడదు, అలా చేస్తే చెక్ చెల్లదని, ఇదీ ఆర్‌బీఐ మార్గదర్శకాలు అంటూ ఓ పోస్ట్ వైరల్‌గా మారింది. ఈ వైరల్ పోస్ట్‌పై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఖాతా స్పందిస్తూ అది తప్పుడు సమాచారమని స్పష్టం చేసింది. నల్ల ఇంకుతో చెక్కులు రాయకూడదని ఆర్బీఐ ఆదేశించిందంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు హల్ చల్ చేస్తున్నాయి. ఇది పూర్తిగా తప్పుడు సమాచారం. "చెక్‌పై రాయడానికి అటువంటి రంగు ఇంక్ ఉపయోగించాలని RBI ఎటువంటి మార్గదర్శకాలను జారీ చేయలేదు" అని PIB ఫాక్ట్ చెక్ తన ఎక్స్-పోస్ట్‌లో పేర్కొంది. ఆర్బీఐ చెక్ ట్రంకేషన్ సిస్టమ్ ప్రకారం, చెక్‌పై రాసేటప్పుడు స్పష్టంగా, శాశ్వతమైన ఇంక్‌ని ఉపయోగించాలి. ఇది రాసిన దానిని మార్చదు. ఇది ఆర్‌బీఐ మార్గదర్శకాల్లో పేర్కొన్న నిబంధన. అయితే చెక్కులో నిర్దిష్టమైన ఇంకు రంగులు రాయాలని ఎక్కడా పేర్కొనలేదు. మరో వాస్తవం ఏమిటంటే, చెల్లింపుదారుడి పేరు, వారికి ఇవ్వాల్సిన డబ్బు చెక్కుపై సంఖ్యలు, అక్షరాలతో రాయాలి. ఒకసారి రాసిన తర్వాత మార్చలేము. అటువంటి టాంపర్డ్ లెటర్, నంబర్‌తో కూడిన చెక్కు బ్యాంకుచే తిరస్కరించబడుతుంది. మీరు చెక్కు జారీ చేసేటప్పుడు ఏదైనా తప్పుగా గుర్తించినట్లయితే, దాన్ని సరిదిద్దడానికి బదులుగా, కొత్త చెక్కును జారీ చేయండి.

# ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్!




భారత కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాలతో కూడిన మెగా డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు బ్లూంబర్గ్ కథనం పేర్కొంది. ప్రస్తుతం దేశంలోని డేటా సెంటర్ల మొత్తం సామర్థ్యం ఒక గిగావాట్ లోపే. రిలయన్స్ ఏకంగా 3 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు వ్యయం 2,000-3,000 కోట్ల డాలర్ల (రూ.1.72-2.58 లక్షల కోట్లు) స్థాయిలో ఉండవచ్చని అంచనా. అంతేకాదు, సామర్థ్యం పరంగా, ప్రపంచంలో ఇదే అతిపెద్ద డేటా సెంటర్ కానుంది.

జామ్‌నగర్‌లో రిలయన్స్‌కు చెందిన ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్దది. త్వరలో ప్రాంతం మరో భారీ కేంద్రానికి వేదిక కాబోతోందన్నమాట. రిలయన్స్ ఏర్పాటు చేయబోయే భారీ డేటా సెంటర్‌కు అమెరికన్ టెక్ దిగ్గజం ఎన్‌విడియా తన అత్యాధునిక బ్లాక్‌వెల్ ఏఐ చిప్‌లను సమకూర్చనుంది. ఇందుకోసం ఎన్‌విడియాతో ఆర్ఐఎల్ గత ఏడాది అక్టోబరులోనే ఒప్పందం కుదుర్చుకుంది.

తెలంగాణ సేన



## బాలయ్యకు జోడీగా సంయుక్త



డాకు మహారాజ్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న బాలయ్య.. ప్రస్తుతం ఆఖండ 2 లో నటిస్తున్న విషయం తెలిసిందే. తనకు అచ్చొచ్చిన దర్శకుడు.. సింహా, లెజెండ్, అఖండ లాంటి బ్లాక్ బస్టర్లను అందించిన బోయపాటి శ్రీనుతో మళ్లీ చేతులు కలిపాడు బాలయ్య. ఈ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'అఖండ 2 – తాండవం' బ్లాక్ బస్టర్ చిత్రం అఖండ సినిమాకు సీక్వెల్‌గా ఈ మూవీ తెరకెక్కనుంది. ఇప్పటికే మహకుంభమేళతో పాటు ఏపీ పరిసరాల్లో షూటింగ్ ప్రారంభించిన ఈ చిత్రం త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి హీరోయిన్‌ని పరిచయం చేసింది చిత్రబృందం. ఈ మూవీలో మలయాళ భామ సంయుక్త నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సంయుక్త పోస్టర్‌ని పంచుకుంది. ఇక ఈ సినిమాను 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట %దీ%4 నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అఖండ తరువాత ఈ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ చిత్రం పొలిటికల్ టచ్‌తో ఉండబోతున్నట్లు తెలుస్తుంది.




## రాఘవా లారెన్స్ కాంచన-4లో ఇద్దరు భామలు ఫైనల్

హార్రర్ కామెడీ జోనర్ సినిమాలకు దక్షిణాదితోపాటు ఉత్తరాది ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న ప్రాంఛైజీ కాంచన. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాఘవా లారెన్స్ కాంపౌండ్ నుంచి ఈ ప్రాంఛైజీలో ఇప్పటికే మూడు పార్టులు రాగా.. ఇప్పుడిక కాంచన 4 టైం కూడా వచ్చేసింది. ఈ చిత్రంలో పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయని తెలిసిందే. అంతేకాదు బీటౌన్ డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తుందని మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత మనీశ్ షా ప్రకటించాడు. ఈ చిత్రాన్ని గోల్డ్ మైన్ ఫిలిమ్స్ తెరకెక్కించనుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను ఫైనల్ చేయాల్సి ఉందని ఇప్పటికే ఓ చిట్‌చాట్‌లో చెప్పాడు మనీశ్ షా. కాంచన 4 జనవరి లేదా ఫిబ్రవరి 2025లో సెట్స్‌పైకి వెళ్లనుందని.. హిందీ, తమిళం, తెలుగు, మలయాళ భాషల్లో తెరకెక్కించబోతున్నామని చెప్పారు. ఈ మూవీ రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోతుందని ఇన్‌సైడ్ టాక్. కాంచన 4 గురువారం ప్రారంభమైంది. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత డిజిటల్ విడుదల అవుతుందని మనీష్ షా స్పష్టం చేశారు. హిందీ వెర్షన్ కూడా జాతీయ స్థాయిలో విడుదలవుతుందన్నారు మనీశ్ షా. కాంచన సిరీస్‌కు హిందీలో కూడా మంచి క్రేజ్ ఉంది. ఈ చిత్రాన్ని బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ హిందీలో లక్ష్మీగా రీమేక్ చేశారు. ఈ సీజన్‌లో హార్రర్ సినిమాలు ప్రధాన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో.. కాంచన 4 కంటెంట్ క్లిక్ అయితే మాత్రం అది నిస్సందేహంగా నిర్మాతలకు కాసుల వర్షం కురిపించే సినిమాగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.




## 'దళపతి 69' ఫస్ట్ లుక్ వచ్చేది అప్పుడే!

రాజకీయల్లోకి ఎంట్రీ ఇచ్చిన తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ తన చివరి చిత్రం దళపతి69లో నటిస్తున్న విషయం తెలిసిందే. అందరూ గోట్ సినిమానే విజయ్‌కు చివరి చిత్రం అనుకున్నారు. అయితే గోట్ కాకుండా అభిమానుల కోసం మరో సినిమాను ప్రకటించాడు విజయ్. తన చివరి చిత్రం ప్రజ సమస్యలపై ఉండబోతున్నట్లు ప్రకటించాడు. దళపతి 69 గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని రిపబ్లిక్ డే కానుకగా.. జనవరి 26 విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. తెలుగు మూవీ భగవంత్ కేసరి సినిమాకు రీమేక్‌గా వస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై మేకర్స్ కూడా క్లారిటీ ఇస్తూ.. రీమేక్ కాదని వెల్లడించారు.



## ఒక్క సినిమాతోనే సెన్సేషన్

### జిమ్‌లో తెగ కష్టపడుతున్న వయ్యారి



సాధారణంగా సినీరంగంలో తెలుగమ్మాయిలకు అవకాశాలు అంతగా రావు అనేది ఇండస్ట్రీలో టాక్. కానీ ఇప్పుడు టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు. అంజలి, ఐశ్వర్య రాజేశ్, వైష్ణవి చైతన్య, కావ్య కళ్యాణ్ రామ్ వంటి ముద్దుగుమ్మలు చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే ఇప్పుడిప్పుడే తెలుగు చిత్రపరిశ్రమలో సత్తా చాటుతుంది ఓ హీరోయిన్. చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. అటు వరుస సినిమాల్లో నటిస్తూనే ఇటు జిమ్ లో తెగ కష్టపడుతుంది. తాజాగా ఈ బ్యూటీకి సంబంధించిన క్రేజీ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ఇంతకీ ఆ వయ్యారి ఎవరో తెలుసా.. ? కథానాయికగా మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది. అందులో అద్భుతమైన నటనతో నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత మరో సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ హీరోయిన్ మరెవరో కాదు. తనే అచ్చ తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య. యూట్యూబ్ లో షార్ట్ ఫిల్మ్స్ ద్వారా చాలా ఫేమస్ అయ్యింది వైష్ణవి చైతన్య. సాఫ్ట్ వేర్ డెవలపర్ సిరీస్ ద్వారా సోషల్ మీడియాలో స్టార్ గా మారిపోయింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇక ఈ అమ్మడు హీరోయిన్ గా నటించిన బేబీ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన ఈ చిత్రానికి యూత్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో ప్రియుడిని మోసం చేసిన ప్రియురాలి పాత్రలో అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. దీంతో వైష్ణవికి ఒక్కసారిగా మంచి గుర్తుంపు వచ్చింది. ఆ తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. బేబీ సినిమాతో వైష్ణవి చైతన్య కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. బేబీ తర్వాత తను నటించిన పలు చిత్రాలు విడుదలై మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ప్రస్తుతం ఆమె సిద్ధు జొన్నలగడ్డతో కలిసి ఓ సినిమా చేస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్ ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది.



# తమలపాకు ఆరోగ్య ప్రయోజనాలు..

భోజనం తర్వాత తమలపాకులు నమలడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచి, అజీర్ణం, కడుపు ఉబ్బరం, ఎసిడిటీ సమస్యలను దూరం చేస్తాయి. తమలపాకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోటి ఇన్ఫెక్షన్లను తగ్గించి, నోటికి శుభ్రతను కల్పిస్తాయి. మానసిక ఒత్తిడి తగ్గించి, నాడీ వ్యవస్థను బలపరచడంలో కూడా ఇవి సహాయపడతాయి. రాత్రి వేళల్లో తమలపాకులు తినడం ద్వారా శరీరంలోని టాక్సిన్స్ బయటికి వెళ్లి శరీరం శుద్ధి అవుతుంది. భోజనం తర్వాత తమలపాకులు తినడం వల్ల కలిగే విశేష ప్రయోజనాలు మీకోసం. తమలపాకులు మన సంప్రదాయ జీవన విధానంలో చాలా ముఖ్యమైనవి. భోజనం తర్వాత తమలపాకులు నమలడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కేవలం ఒక సంప్రదాయపు అలవాటుగా కాకుండా శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న ఈ తమలపాకుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తమలపాకులు భోజనం తర్వాత నమలడం జీర్ణవ్యవస్థపై మంచి ప్రభావం చూపిస్తుంది. ఇవి జీర్ణక్రియ ప్రక్రియను వేగవంతం చేసి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తాయి. అజీర్ణం, వాపు వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో తమలపాకులు కీలక పాత్ర పోషిస్తాయి. తమలపాకులు నమలడం వల్ల పేగుల ఆరోగ్యం మెరుగవుతుంది. తమలపాకుల్లో ఉండే సహజ గుణాలు పేగులను శుభ్రంగా ఉంచుతాయి. ఇవి శరీరంలో వ్యర్థాలను సులభంగా బయటికి పంపి, శుభ్రమైన పేగులను ఉంచడంలో సహాయపడతాయి. తమలపాకులు నమలడం వల్ల రాత్రి వేళల్లో వచ్చే ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇవి కడుపులో అధిక ఆమ్లం ఉత్పత్తిని నియంత్రించి అసౌకర్యాలను తగ్గిస్తాయి. రాత్రి భోజనం తర్వాత తమలపాకులను తీసుకోవడం ఈ సమస్యలను దూరం చేస్తుంది. తమలపాకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి నోటి ఇన్ఫెక్షన్లను నివారించి, నోటిని శుభ్రంగా ఉంచుతాయి. నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఇవి సహాయపడతాయి. అందువల్ల తమలపాకులు నమలడం నోటి ఆరోగ్యానికి మంచి చిట్కాగా చెప్పవచ్చు. తమలపాకులను నమలడం వల్ల నాడీ వ్యవస్థ ఆరోగ్యం మెరుగవుతుంది. ఇవి మానసిక ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతతను కలిగిస్తాయి. రాత్రి వేళల్లో తమలపాకులు తినడం వల్ల నరాలు రిలాక్స్ అవుతాయి. తమలపాకులు శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపడంలో సహాయపడతాయి. ఇవి శరీర శుద్ధి ప్రక్రియలో సహాయకరంగా ఉంటాయి. గుండె, శ్వాసకోశ సమస్యలకు తమలపాకులు సహజ చికిత్సగా పనిచేస్తాయి. కాబట్టి తమలపాకులను భోజనం తర్వాత నమలడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# లీచీ పండ్లు ఆరోగ్య ప్రయోజనాలు



లీచీ పండును తినడం శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ఫైబర్, నీటిశాతం జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. లీచీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచి రక్తపోటును నియంత్రిస్తుంది. లీచీ పండు తినడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. మనం రోజు తినే పండ్లలో కొన్న పండ్లకి బాగా డిమాండ్ ఉంటుంది. ఆ డిమాండ్ ఉన్న పండ్లలో లీచీ పండ్లు ఒకటి. ఈ పండు చాలా రుచికరమైనది పోషకాలతో నిండి ఉంటుంది. ఇది చూడడానికి ఎరుపు రంగులో ఉంటుంది. గుండ్రంగా, చిన్న ముళ్ళు ఉండే పొరతో ఉంటుంది.

ఇందులో ఎన్నో లాభాలు ఉంటాయి. దీని రుచి పుల్లని, తియ్యనిగా అలాగే పండు జ్యూసి గా ఉండే గుజ్జు ఉంటుంది. ఇందులో బోలెడు పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా విటమిన్ సి, పొటాషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. లీచీ పండును తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. లీచీ పండులో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని నిరోధించి, క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడంలో సహాయపడతాయి. లీచీలో ఉండే పోలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు శరీరంలోని కణాలను రక్షిస్తాయి. లీచీ పండు గుండెకు మేలు చేసే గుణాలను కలిగి ఉంది. ఇందులో పోటాషియం, ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి రక్తపోటు నియంత్రణలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె వ్యాధులను నివారించడంలో ఇది సహాయపడుతుంది.

లీచీ పండును తినడం ద్వారా ఆరోగ్యకరమైన బరువును నిలబెట్టుకోవచ్చు. ఇందులో తక్కువ క్యాలరీలు, ఎక్కువ నీటి శాతం ఉండడం వల్ల ఇది బరువు తగ్గేందుకు అనుకూలంగా పనిచేస్తుంది. దీని ప్రకృతిసిద్ధమైన స్వీట్ ఫ్లేవర్ కారణంగా ఇతర పిండి పదార్థాల వినియోగాన్ని తగ్గించవచ్చు. లీచీ పండులో ఉండే ప్రత్యేకమైన పాలీఫెనాల్స్ కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి కాలేయాన్ని శుద్ధి చేయడంలో, దాని పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. లీచీ పండు రక్తంలో చక్కెర స్థాయిలను బ్యాలెన్స్ చేయడంలో సహాయపడుతుంది.

# ప్రోటీన్ ఫుడ్ అధికంగా తీసుకుంటున్నారా..?

ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషకం అయినప్పటికీ, అధిక మోతాదులో తీసుకోవడం ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శరీర బరువుకు తగిన మోతాదులోనే ప్రోటీన్ తీసుకోవాలి. ప్రోటీన్ అధికంగా తీసుకోవడం వల్ల దాహం, నీరసత, తలనొప్పి, మలబద్ధకం, నోటి దుర్వాసన వంటి సమస్యలు ఏర్పడతాయి. ఇది మూత్రపిండాలపై అధిక భారం వేస్తుంది. చికెన్, గుడ్లు, రొయ్యలు వంటి ఆహారాలు శరీరంలో వేడి పెంచి ఒంటినొప్పులు కలిగిస్తాయి.ప్రోటీన్ శరీరానికి అత్యవసరమైన పోషకాల్లో ఒకటి. కండరాల నిర్మాణం, కణాల మరమ్మతు, శక్తి సాధనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ప్రోటీన్ అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపుతుంది. ముఖ్యంగా జిమ్ ట్రైనింగ్ లేదా డైట్ కారణంగా ఎక్కువ ప్రోటీన్ తీసుకునే వారిలో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రతి వ్యక్తి శరీర బరువుకు తగినంత ప్రోటీన్ మాత్రమే తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మన శరీర బరువును బట్టి రోజుకు ఒక కిలోకు 0.8 గ్రాముల ప్రోటీన్ అవసరం. దీనికంటే అధికంగా తీసుకుంటే శరీరంలో ప్రోటీన్ విషపదార్థాలుగా మారి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్రోటీన్ ఎక్కువ తీసుకోవడం మూలంగా మూత్రపిండాలు అధికంగా పనిచేయాల్సి వస్తుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు పంపేందుకు ఇవి చాలా కష్టపడతాయి. దీని ఫలితంగా శరీరం నీరసిస్తుంది. ప్రోటీన్ అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి అవసరం పెరుగుతుంది.



దీనివల్ల ఎక్కువ దాహం వేయడమే కాకుండా.. తాగిన నీరు కూడా శరీరానికి సరిపోదు. ఈ పరిస్థితి శరీరానికి బలహీనతను తెస్తుంది. తలనొప్పి, ఒంటిలో అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇది ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకునే వారిలో కనిపించే సాధారణ సమస్య.ప్రోటీన్ అధికంగా తీసుకునే వారికి నోటి నుంచి దుర్వాసన సమస్య కలగడం సహజమే. ప్రోటీన్ డైజెస్ట్ అయినప్పుడు రెండు రకాల ఆమ్లాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఎక్కువగా నీళు తాగడం మంచిది.ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సమస్యలు, ముఖ్యంగా మలబద్ధకం ఎక్కువగా ఎదురవుతాయి. కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతుంది. కాబట్టి ప్రోటీన్ ఆహారంతో పాటు సరైన మోతాదులో కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని కూడా తీసుకోవడం మంచిది. మటన్, చికెన్, గుడ్లు, చేపలు, పాలు, పెరుగు, చీజ్, బాదం, జీడిపప్పు, వాల్నట్స్, బీన్స్, శెనగలు వంటి ఆహారాలలో ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది. ఇవి తగిన మోతాదులో తీసుకుంటేనే శరీరానికి మేలు చేస్తాయి. మరీ అధికంగా తీసుకుంటే మాత్రం పలు సమస్యలు తలెత్తుతాయి.చికెన్, గుడ్లు, రొయ్యలు వంటి ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారాలు శరీరానికి వేడి కలిగిస్తాయి. వీటిని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ఒంటి నొప్పులు, అలసట వంటి సమస్యలు ఏర్పడతాయి. అందువల్ల ప్రోటీన్‌తో కూడిన ఆహారాన్ని సమతులంగా తీసుకోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రోటీన్ శరీరానికి ఎంతో ముఖ్యమైన పోషకం అయినప్పటికీ, దానిని లిమిటెడ్ గా తీసుకోవడం అనేది ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# బెల్లం తినడం వల్ల లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు..



ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది మరియు జ్ఞాపకశక్తిని పెంచడంలో సహాయపడుతుంది. శరీరంలోని జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. శరీరం నుండి విష వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. బెల్లం, పుట్నాల పప్పును రోజూ తీసుకోవడం వల్ల కండరాలు వృద్ధి చెందుతాయి. శారీరక బలహీనతను దూరం చేసి శరీరాన్ని దృఢంగా మార్చుతుంది. వేయించిన శనగలు వీటినే పుట్నాలు అని కూడా అంటారు. వీటితో బెల్లం కలిపి తింటే ఎన్ని లాభాలో తెలిస్తే.. అస్సలు వదులుకోరు. ముఖ్యంగా శీతాకాలంలో ఖాళీ కడుపుతో బెల్లం, పుట్నాలు కలిపి తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో బెల్లం, పుట్నాలు కలిపి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెబుతున్నారు. ఇందులో యాంటీ–ఆక్సిడెంట్లు, జింక్, సెలీనియం వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి కాపాడతాయి. అంతేకాదు.. అనేక దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బెల్లం, వేయించిన శనగపప్పు..ఈ రెండూ విడి విడిగా రుచిగా ఉంటాయి. కలిపి తింటే రుచి అమోఘంగా ఉంటుంది.. టేస్ట్‌లోనే కాదు పోషక విలువలూ కూడా అదే రేంజ్‌లో ఉంటాయి. అందుకే దీన్ని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. శనగపప్పులో ప్రొటిన్లు ఎక్కువగా ఉంటాయి. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దీంతో పాటు బెల్లంలో జింక్, సెలీనియం మెండుగా ఉన్నాయి. వేయించిన శనగపప్పులో బీ6, సీ, ఫోలేట్, నియాసిన్, థయామిన్, రైబోఫ్లావిన్, మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, రాగి వంటి ఇతర ఖనిజాలు ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెల్లం, వేయించిన శనగపప్పు తినటం వల్ల జీర్ణవ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇది మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది. ఇది కడుపుని శుభ్రపరుస్తుంది. శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. బెల్లం, పుట్నాలు కలిపి తినటం వల్ల ప్రోటీన్, పొటాషియం, పిండి పదార్థాలు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాలు, ఎముకలను బలోపేతం చేస్తాయి. కండరాల అభివృద్ధికి సహాయపడతాయి. ఐరన్ పుష్కలంగా ఉండే బెల్లం, పుట్నాలు రక్తహీనతను నివారిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. ముఖ్యంగా, ఇది మహిళల్లో ఇనుము లోపాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. బెల్లం, పుట్నాలలో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం అధికంగా ఉండటం వల్ల ఇది ఎముకల నొప్పిని తగ్గించి, ఎముకలను బలపరుస్తుంది. ఇది అవసరమైన పోషకాలను కలిగి ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. రోజూ ఉదయాన్నే బెల్లం, శనగపప్పు తింటే ఈజీగా బరువు పెరుగుతారు.

# కరివేపాకు నీరు తాగితే ఆరోగ్యమే..!



ఇది శరీర ఆరోగ్యంతో పాటు అందమైన చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. కరివేపాకు నీరు తాగడం వల్ల మీ కండరాలు, నరాలకు ఉపశమనం కలుగుతుంది. ఇది మీ శరీరానికి, మనస్సుకు శాంతిని ఇస్తుంది. ఇది ఒత్తిడితో పోరాడటానికి సహాయపడుతుంది. మీరు ఈ డిటాక్స్ డ్రింక్‌తో మీ రోజును ప్రారంభించినట్లయితే, మీరు రోజంతా ప్రశాంతంగా, రిఫ్రెష్‌గా ఉంటారు. కరివేపాకు ఆహారం రుచిని పెంచడమే కాకుండా మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉండే కరివేపాకు శరీరానికి శక్తిని అందిస్తుంది.

జీవక్రియను పెంచి జీర్ణక్రియకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో కరివేపాకును తీసుకుంటే మీరు ఊహించని లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది జీర్ణవ్యవస్థను వేగవంతం చేస్తుంది. బరువు పెరగకుండా నియంత్రిస్తుంది. ఇంకా మరెన్నో లాభాలు ఉన్నాయి. కరివేపాకులో ఎ, బి, సి, ఇ లు సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇందులో అనేక యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్, డైటరీ ఫైబర్ కూడా ఉన్నాయి. ఇది బరువు నిర్వహణ, కొవ్వు తగ్గడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకు నీటిని కూడా తయారు చేసుకుని తాగొచ్చు. ఇది శరీర ఆరోగ్యంతో పాటు అందమైన చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. కరివేపాకు నీరు తాగడం వల్ల మీ కండరాలు, నరాలకు ఉపశమనం కలుగుతుంది. ఇది మీ శరీరానికి, మనస్సుకు శాంతిని ఇస్తుంది. ఇది ఒత్తిడితో పోరాడటానికి సహాయపడుతుంది. మీరు ఈ డిటాక్స్ డ్రింక్‌తో మీ రోజును ప్రారంభించినట్లయితే, మీరు రోజంతా ప్రశాంతంగా, రిఫ్రెష్‌గా ఉంటారు. కరివేపాకులో ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు మీ జుట్టుకు టానిక్‌గా పనిచేస్తాయి. ఇది హెయిర్ ఫోలికల్స్ ను దృఢంగా చేయడంతో పాటు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఇది స్కాల్ప్‌కి పోషణనిచ్చి జుట్టును మెరిసేలా చేస్తుంది. కరివేపాకులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మంలో వృద్ధాప్యాన్ని వేగవంతం చేసే ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇది మీ చర్మాన్ని ఎక్కువ కాలం యవ్వనంగా ఉంచుతుంది.


# ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే..

ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయలు, పండ్లలో బొప్పాయి ముఖ్యమైనది. ఈ పండు ఆరోగ్యాన్ని కాపాడటంలో ఎంతో సహాయపడుతుంది. బొప్పాయి పండు రోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బరువు తగ్గడం నుంచి గుండె ఆరోగ్యానికి మెరుగుపరచడం వరకు దీనివల్ల లెక్కలేనన్ని లాభాలు ఉన్నాయి.ఆరోగ్యం బాగుండాలంటే రోజూ తీసుకునే ఆహారం కూడా సరిగ్గా ఉండాలి. సాధారణంగా కూరగాయలు, పండ్లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలో కొన్ని పండ్లు ఆరోగ్యాన్ని అదుపులో ఉంచడంలో కూడా సహాయపడతాయి. ఇటువంటి వాటిల్లో బొప్పాయి పండు ముందు వరుసలో ఉంటుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు. బొప్పాయి రుచికరమైనది మాత్రమే కాదు, పోషకమైనది కూడా. అలాగే సంవత్సరంలో 12 నెలలు లభించే పండ్లలో బొప్పాయి ఒకటి. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందించే అద్భుత పండు. రోజూ ఉదయాన్నే ఈ పండు ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అనేక రకాల వ్యాధులు నయమవుతాయట. బొప్పాయిలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బొప్పాయి జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. బొప్పాయిలో ఉండే డైజెస్టివ్ ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది ఆమ్లత్వం, గ్యాస్, మలబద్ధకాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది, ఇది మధుమేహం లక్షణాలను కూడా తగ్గిస్తుంది. బొప్పాయిలో పొటాషియం, ఇతర పోషకాలు అధికంటా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బొప్పాయిలో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇది క్యాన్సర్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. ముఖ్యంగా కొలొరెక్టల్ క్యాన్సర్ నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.



# దళిత ఓట్లపై ప్రధాన పార్టీల గురి

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోరు జరగబోతోంది. ఓటర్లను ఆకర్షించేందుకు మూడు ప్రధాన పార్టీలు పోటీపడి ఓటర్లపై హామీలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో కీలకంగా మారే దళిత ఓటర్లపై మూడు పార్టీలు ప్రత్యేకంగా దృష్టిసారించాయి. దాంతో ఈసారి ఢిల్లీలో దళితుల ఓట్లు మూడు పార్టీల మధ్య చీలిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయి. అంతేగాక మరో 30 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో దళితుల ఓట్లు ఉన్నాయి. ఢిల్లీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ దళిత ఓటర్లు బీజేపీ వైపే మొగ్గుచూపారు. ఆప్ రెండు పర్యాయాలు వరుసగా అధికారంలోకి రావడంలో దళితుల ఓట్లు కీలకపాత్ర పోషించాయి. అయితే రెండు సార్లు ఆప్‌కు అధికారం కట్టబెట్టినా దళితుల జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదు. దాంతో దళితుల్లో కొందరు ప్రస్తుతం ఆప్‌పై అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆప్‌కు దళితుల మద్దతు తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు, సబాల్టర్న్ మీడియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ కుశ్ అంబేద్కర్?వాదీ చెప్పారు. ఇక బీజేపీకైతే ఢిల్లీలో ఎప్పుడూ దళితుల ఆదరణ లభించలేదు. అందుకే 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 12 ఎస్సీ నియోజకవర్గాల్లో ఒక్కటంటే ఒక్కటి కూడా బీజేపీ గెలుచుకోలేకపోయింది.



అంతకుముందు జరిగిన ఎన్నికల్లో కూడా బీజేపీ 2-3 సీట్లతో మాత్రమే సరిపెట్టుకుంది. దాంతో ఈసారైనా దళిత ఓటర్ల మనసు గెలువాలని ఆ పార్టీ ప్రణాళిలు సిద్ధం చేస్తోంది. దళితులను ఆకర్షించేందుకు అనేక వ్యూహాలను రచిస్తోంది. వారిని ఊరించే హామీలు గుప్పిస్తోంది. దళిత మెజారిటీ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దళితుల ఓట్లను ఆకర్షించేందుకు గత కొన్ని నెలలుగా బీజేపీ ఎస్సీ మోర్చా ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇదిలావుంటే ఆప్‌పై దళిత ఓటర్లు అసంతృప్తిగా ఉండటంతో తమకు ఎస్సీ నియోజకవర్గాలు కలిసి వస్తాయని కాంగ్రెస్ పార్టీ లెక్కలు వేస్తోంది. కానీ దళిత ఓటర్లను ఆకర్షించడంలో మాత్రం కాంగ్రెస్ ఆలస్యం చేస్తోంది. ఈ విషయాన్ని గత ఏడాది ఆప్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమే స్వయంగా చెప్పారు. దళిత ఓటర్లను ఆకర్షించేలా ముందే ప్రచారం ప్రారంభించి ఉంటే మరింత మద్దతు పొందేవాళ్లమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఆప్‌కు దళితుల్లో ఆదరణ తగ్గినప్పటికీ మెజారిటీ దళిత ఓటర్లు ఆప్ వైపే మొగ్గే అవకాశం కనిపిస్తున్నది. ఎందుకంటే బీజేపీపై ఢిల్లీ దళితుల్లో అనాదిగా సదభిప్రాయం లేకపోవడం, కాంగ్రెస్ పార్టీ దళితులను ఆకర్షించడంలో విఫలం కావడం లాంటి పరిణామాలు ఆప్‌కు కలిసివచ్చేలా ఉన్నాయి. మూడు పార్టీలను పోల్చి చూస్తే తమకు ఆపే బెటర్ అనే ఆలోచనలో మెజారిటీ దళితులు ఉన్నారు.

# మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్

మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధం మొదటి నుండి పెద్ద సమస్యగా మారింది. దీనిపై అధికార పక్షంతోపాటు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. 2023లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మద్య నిషేధం అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగిసిన ఒక సంవత్సరం తర్వాత, రాష్ట్రంలోని మోహన్ యాదవ్ ప్రభుత్వం శుక్రవారం(జనవరి 24) రాష్ట్రంలోని 17 ప్రధాన నగరాల్లో మొదటి దశలో మద్యాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఇందులో ఉజ్జయిని మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఉంది. ప్రభుత్వ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వివరిస్తూ, రాష్ట్రాన్ని మద్య నిషేధ రాష్ట్రంగా మార్చేందుకు తొలి అడుగుపడిందన్నారు. ఇందులో భాగంగా తొలుత 17 మతపరమైన పట్టణాలలో మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు. మునిసిపల్ కార్పొరేషన్ ఉజ్జయినితో పాటు, మునిసిపల్ కార్పొరేషన్ మెహర్, డాటియా, పన్నా, మాండ్లా, ముల్తాయ్, మందసౌర్, నగర పంచాయతీ ఓర్చా, చిత్రకూట్, అమర్‌కంటక్, మహేశ్వర్, ఓంకారేశ్వర్, మండలేశ్వర్ వంటి నగరాల్లో మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు సీఎం చెప్పారు. గ్రామ పంచాయతీలో సల్కాన్‌పూర్, బండక్‌పూర్, కుండల్‌పూర్, బర్మన్ కాలా, లింగ, బర్మన్ ఖుర్ద్ గ్రామాల్లో మద్య నిషేధం విధిస్తున్నట్లు సీఎం మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. మహేశ్వరంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం మోహన్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో మద్యపాన నిషేధంపై నిర్ణయం తీసుకున్న తర్వాత ఈ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. ఈ సమావేశం




గురించి సీఎం మీడియాతో మాట్లాడుతూ.. మద్య నిషేధ నిర్ణయాన్ని వివరిస్తూ.. అయా నగరాలు లేదా గ్రామ పంచాయతీల్లో మద్యం షాపులను మూసివేయాలని నిర్ణయించిన చోట వాటి స్థానంలో ఇతర షాపులు తెరవబోమని చెప్పారు. శాశ్వతంగా మూసివేయడం జరుగుతుందన్నారు. మద్య నిషేధం ప్రకటించిన చాలా ప్రదేశాలు మత స్థలాలు అని సీఎం అన్నారు. నర్మదా నది ఒడ్డుకు ఇరువైపులా 5 కిలోమీటర్ల విస్తీర్ణంలో మద్యపాన నిషేధం, మునుపటి విధానాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూ దానిని కొనసాగిస్తామన్నారు. ఈ విధానంలో ఎలాంటి మార్పు ఉండదన్న సీఎం.. క్రమంగా రాష్ట్రాలు నిషేధం వైపు వెళ్లాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

## 76వ గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు..

# భారత్‌లో 3 రోజుల పర్యటన

**న్యూఢిల్లీ :** ఆదివారం జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ క్రమంలో ఆయన గురువారం రాత్రికి భారత్‌కి వచ్చారు. ఇండోనేషియా దేశాధినేత భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఇతర అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా సుబియాంటో ముఖ్య అతిథిగా గణతంత్ర దినోత్సవ వేడులకల్లో హాజరుకానున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడి సుబియాంటోకి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా విమానాశ్రయంలో స్వాగతం పలికారు. మొదటి పర్యటనలో భాగంగా న్యూ ఢిల్లీకి చేరుకున్నందుకు సుబియాంటోకి హృదయపూర్వక స్వాగతం అంటూ %వీజూా% ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ పర్యటన భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. మొత్తం మూడు రోజుల పర్యటనతో సుబియానాటో.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో వరుస సమావేశాలను నిర్వహించనున్నారు. రెండు దేశాలు రాజకీయాలు, రక్షణ, భద్రత, వాణిజ్యంతో సహా పలు రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించుకోనేందుక పలు కీలక ఒప్పందాలను కుదుర్చుకోవాలని భావిస్తున్నారు. రెండు దేశాల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. అంతేకాకుండా సుబియాంటో పర్యటన సందర్భంగా 3వ సీఈవో ఫోరమ్ కూడా జరగనుంది. ఇక సుబియాంటో.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన నాల్గవ ఇండోనేషియా అధ్యక్షుడు. 1950లో జరిగిన భారత తొలి గణతంత్ర వేడుకలకు ఇండోనేషియా తొలి అధ్యక్షుడు సుకర్ణో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇండోనేషియా నుండి 352 మంది సభ్యులతో కూడిన కవాతు, బ్యాండ్ బృందం ఇక్కడ



జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొననుంది. ఇండోనేషియా కవాతు, బ్యాండ్ బృందం విదేశాల్లో జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రధాని మోదీ 2018లో ఇండోనేషియాకు వెళ్లారు. ఆ సమయంలో భారత్-ఇండోనేషియా సంబంధాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి చేరుకున్నాయి. జనవరి 24న సాయంత్రం 4:00 గంటలకు తాజ్ మహల్ హెూటల్‌లో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో భేటీ. జనవరి 25న, ఉదయం 10:00 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఉత్సవ రిసెప్షన్‌లో పాల్గొంటారు. ఆ తర్వాత రాజ్‌ఘాట్‌లో పుష్పగుచ్ఛం ఉంచుతారు. అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన సమావేశం కానున్నారు. ఇందులో అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు), పత్రికా ప్రకటనలు ఉంటాయి. సాయంత్రం 4:00 గంటలకు తాజ్ మహల్ హెూటల్‌లో ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్‌తో సమావేశమవుతారు. రాత్రి 7:00 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరవుతారు. మధ్యాహ్నం తర్వాత రాష్ట్రపతి భవన్‌లో అధ్యక్షుడు ముర్ము ఏర్పాటు చేసిన 'ఎట్ హెూమ్' రిసెప్షన్‌లో పాల్గొంటారు. సాయంత్రం 5:30 గంటలకు ఆయన ఇండోనేషియాకు తిరిగి బయలుదేరతారు.

## మహారాష్ట్రలో భారీ పేలుడు ఐదుగురి మృతి..



మహారాష్ట్రలో భారీ పేలుడు సంభవించింది. భండార జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ పైకప్పు కుప్పకూలిపోయింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. నాగ్ పూర్ డిఫెన్స్ పిఆర్వో ఈ పేలుడు ఘటనపై అధికారిక ప్రకటన చేశారు. పేలుడుకు గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కావడంతో తీవ్రత ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలోచాలా మంది చిక్కుకుపోయారు. అందులో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని భండార జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే డాక్టర్లను ఆదేశించారు. ఇప్పటివరకు మొత్తం పద్నాలుగు మందిని రక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వర్కర్లు చనిపోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల దూరం వినిపించిందని చెప్పారు. భారీగా పొగ, మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ దృశ్యాలను దూరాన ఉన్న కొందరు తమ కెమెరాల్లో బంధించారు. కాగా భండారాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే స్పందిస్తూ.. "ఇది మోదీ ప్రభుత్వ వైఫల్యం" అని అన్నారు.

## పాల ధరలను తగ్గించిన అమూల్



దేశంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి సంస్థ 'అమూల్' కీలక నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా పాల ధరలను తగ్గించింది. ఈ విషయాన్ని గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా శుక్రవారం ప్రకటించారు. అమూల్ గోల్డ్, అమూల్ తాజా, అమూల్ టీ స్పెషల్ పాలపై రూ.1 చెప్పున తగ్గించినట్లు వెల్లడించారు. ఈ తగ్గింపు లీటర్ ప్యాక్‌కు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. తాజా నిర్ణయంతో లీటర్ అమూల్ గోల్డ్ పాల ధర రూ.66 నుంచి రూ.65కి తగ్గింది. అమూల్ టీ స్పెషల్ మిల్క్ లీటర్ ప్యాకెట్ ధర రూ.62 నుంచి రూ.61కి, అమూల్ తాజా పాల ధర లీటరుకు రూ.54 నుంచి రూ.53కి తగ్గింది. ఇన్ని రోజులూ అధిక పాల ధరలతో ఇబ్బంది పడుతున్న వినియోగదారులకు.. తాజా నిర్ణయంతో కాస్త ఊరట లభించినట్లైంది. కొత్త ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని సంస్థ ప్రకటించింది. కాగా, అమూల్ చివరిసారిగా గతేడాది జూన్‌లో పాల ధరలను లీటరుకు రూ.2 పెంచిన విషయం తెలిసిందే.

## జైల్లో ఉన్నప్పుడు నాకు సీఎం పదవి ఆఫర్ చేశారు.. బీజేపీపై సిసోడియా సంచలన ఆరోపణలు




భారతీయ జనతాపార్టీపై ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను తీహార్ జైల్లో ఉన్న సమయంలో బీజేపీ తనకు ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఓ జాతీయ మీడియాతో సిసోడియా మాట్లాడుతూ.. జైల్లో తాను ఇబ్బందులు పడుతున్న విషయం బీజేపీకి అర్థమైందన్నారు. దానికి తోడు తన భార్య అనారోగ్యం బారినపడటం, కుమారుడు చదువుకుంటున్నాడని తెలిసి వాళ్లు తనకు బీజేపీలో చేరాలంటూ ఆఫర్ ఇచ్చినట్లు చెప్పారు. అలా చేస్తే ఆప్ కూటమిని విచ్ఛిన్నం చేస్తామని, ఆ తర్వాత తనను సీఎంను చేస్తామని బీజేపీ నేతలు చెప్పినట్లు సిసోడియా వివరించారు. దీనికి అంగీకరించకుంటే సుదీర్ఘకాలంపాటు జైల్లోనే ఉండాల్సి వస్తుందని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. 'కేజ్రీవాల్‌ను వదిలెయ్.. లేదంటే జైల్లోనే మగ్గిపో..' అంటూ అల్టిమేటం జారీ చేశారని సిసోడియా ఆరోపించారు. ఇతర పార్టీల నేతలను కొనుగోలు చేయడమే బీజేపీ విధానమని ఈ సందర్భంగా సిసోడియా ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రజల అవసరాలతో వారికి ఎటాంటి పట్టింపులూ ఉండవని వ్యాఖ్యానించారు. కేవలం అధికారం కోసమే ఆరాటపడుతున్నారన్నారు. వారి మాట వినకుంటే తప్పుడు కేసులతో జైలుకు పంపుతారని దుయ్యబట్టారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సిసోడియా 2023లో అరెస్టైన విషయం తెలిసిందే. దాదాపు 17 నెలల పాటు ఆయన తీహార్ జైల్లో ఉండాల్సి వచ్చింది. గతేడాది సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బయటకు వచ్చారు. ఇక వచ్చే నెల 5న ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సిసోడియా జాంగ్‌పురా నుంచి పోటీ చేస్తున్నారు.

## మూడు పాఠశాలలకు బాంబు బెదిరింపులు.. భయాందోళనలో విద్యార్థులు




దేశంలో బాంబు బెదిరింపులు మరోసారి కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితం తమిళనాడులోని రెండు పాఠశాలలకు, నిన్న ముంబైలోని ఓ పాఠశాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలోని మూడు పాఠశాలలకు బెదిరింపులు వచ్చాయి. వడోదరలోని నవరచన స్కూల్ సహా మొత్తం మూడు పాఠశాలలకు శుక్రవారం ఉదయం ఈ బెదిరింపులు వచ్చాయి. దుండగులు ఈమెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల్లోని విద్యార్థులను, సిబ్బందిని వెంటనే బయటకు పంపించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాల సాయంతో ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ కనిపించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న వడోదర పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332